www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 160 శుక్రవారం, మార్చి 06, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ

# కేబినెట్ సబ్ కమిటీ

**కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి**

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**

**ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్,మార్చి5**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ



మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడమిగతా2లో...



## రెండు రాజ్యసభ స్థానాలకు

# కాంగ్రెస్ నామినేషన్

**అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు**

సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

ఈ నెల 16న ఎన్నికలు.. నామినేషన్లకు నేడే చివరి రోజు



**హైదరాబాద్,మార్చి5**

తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. మిగతాది 2లో...



# ముగిసిన నితీశ్ శకం

**రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్**

**బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!**

**సీఎం రేసులో సామ్రాట్ , నిత్యానంద , దిలీప్ జైశ్వాల్**

**పాట్నా :**

బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీశ్ కుమార్, రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. మిగతా2లో...

## తెలంగాణలో భానుడి భగభగ...



**ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు**

**వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన**

**హైదరాబాద్,మార్చి5**

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలోమిగతా2లో...

# మూసీ పేరుతో దోపిడీ

**బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్**

**ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్**

**సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్**

**హైదరాబాద్,మార్చి5 :**

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...



## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**తెలంగాణలో 14 నుంచి, ఏపిలో 16 నుంచి పరీక్షలు**

**వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**

**హైదరాబాద్,మార్చి5 :**

తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్-ఎస్సీ బోర్డులు మిగతా2లో...



# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం


**ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు**

**ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన**

**వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం**

**విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం**

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...



## కుటుంబ నియంత్రణ నుంచి

# జనాభా పెరుగదల లక్ష్యం

**దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు**

**రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు**

**2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు**


**ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం**

**పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి**

**అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,మార్చి5 :**

జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం మిగతా2లో...



## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**కడియం విచారణ పూర్తి...**

**దానం విచారణ 7కు వాయిదా**



**హైదరాబాద్,మార్చి5 :**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మిగతా2లో...

## తెలంగాణలో భానుడి భగభగ...

**(మొదటి పేజి తరువాయి)**

అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ముగిసిన నితీశ్ శకం



**(మొదటి పేజి తరువాయి)**

ఈ నేపథ్యంలో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.

ప్రస్తుత అంచనాల ప్రకారం, కొత్త ప్రభుత్వంలో బీజేపీ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోనుంది. ఈ రేసులో ప్రధానంగా ముగ్గురు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారు ఎవరంటే...?

సామ్రాట్ చౌదరి: ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఓబీసీ (కుష్వాహా) సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో పట్టు ఉండటం ప్లస్ పాయింట్.నిత్యానంద రాయ్: కేంద్ర మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యాదవ సామాజికవర్గానికి చెందిన ఈయనను సీఎంగా చేయడం ద్వారా, ఆర్జేడీ (తేజస్వి యాదవ్) ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. అమిత్ షాతో నిత్యానంద రాయ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దిలీప్ జైశ్వాల్: బీహార్ మంత్రి దిలీప్ జైశ్వాల్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈయనకు పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**(మొదటి పేజి తరువాయి)**

పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.

విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్-సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**(మొదటి పేజి తరువాయి)**

మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

## లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

**తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత**

**త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు**

**తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన**



**తిరుపతి,మార్చి5:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు.

**కొత్త శకంలో భారత్-యూరప్ బంధం**

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కీలక ఒప్పందాలపై సంతకాలు**

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

# రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

**(మొదటి పేజి తరువాయి)**

అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.

ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**(మొదటి పేజి తరువాయి)**

, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.

పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

**(మొదటి పేజి తరువాయి)**

. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని



ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

## కుటుంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్దాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 05( పీపుల్స్ న్యూస్)** ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఇంచర్ల శివారు లోని ఎర్రి గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భవన నిర్మాణ పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డి ఈ లింగ రెడ్డి, గుత్తేదారు కృష్ణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేట సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

**సర్పంచ్ బొమ్మకంటి అంశావతి రమేష్**







**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 05 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు గ్రామ సర్పంచ్ బొమ్మ కంటి వంశవతి రమేష్ దంపతులు అన్నారు. గురువారం గ్రామ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు తీర్మానాలను చేశారు. వేసవి సమీపించడంతో మంచినీటి ఎద్దడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ లైట్లు, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, చెత్త, చెదారాన్ని నిరంతరం డంపింగ్ యార్డ్ కు తరలించడం, సైడ్ డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల నిర్మాణంతో పాటు, ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు జీవనోపాధి కల్పించడం లాంటి పనులను చేపట్టడం, గ్రామాన్ని సుందరీకరణ చేసి..మరో గంగాదేవి పల్లి గ్రామంగా ముల్కలపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభ దృష్టి సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొండ తిరుపతి , వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

# పండగ వాతావరణం లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణ.


**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 05 (పీపుల్స్ న్యూస్)**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను ములుగు జిల్లాలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ, పండగ వాతావరణం లో నిర్వహించాలని గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని,దీనిలో భాగంగా అన్నిశాఖల అధికారులు శ్రద్ధ తో సమన్వయం తో పని చేయాలని అన్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు కీలక సూచనలను చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో క్లీన్‌లినెస్ మెయింటైన్ చేయడం, అన్ని ఫైల్స్ ని ఈ-ఆఫీస్ కి తీసుకురావడం, అన్ని గ్రామాలలో క్లీన్‌లినెస్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాల పై, ప్రజా ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తామని, ప్రజల ఆరోగ్య దృష్ట్యా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు చేపడతామని ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులకు సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేయనున్నారని అధికారులు హాజరు కావాలని సూచించారు.

# ఆన్లైన్లోనే పౌర సేవల దరఖాస్తుల విచారణ

**ఆర్డీవో ఎన్. వెంకటేష్**
**జిపిఓలకు మీసేవ మొబైల్ యాప్ పై శిక్షణ**
**ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**
**ఇక పూర్తిగా కాగిత రహితం**
**దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం**





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 05(పీపుల్స్ న్యూస్)** :రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగనుంది.కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఆర్డిఓ ఎన్ . వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం ధ్రువీకరణ పత్రం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ములుగు జిల్లాలో ఈ మొబైల్ యాప్ వినియోగం పైన కలెక్టరేట్ కార్యాలయంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ ఇచ్చారు.మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా డిప్యూటీ తహసీల్దార్(డీటీ) లాగిన్‌కి చేరవేరుస్తారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. . ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైందని ములుగు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అన్ని మండలాల జిపిఓ లు ఒ మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచం

**గర్భాశయ క్యాన్సర్ నివారణ**
**హెచ్. పి. వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 05( పీపుల్స్ న్యూస్):**హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని, గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్. పి. వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఏరియా హాస్పిటల్ ఏటూరునాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ లతో,గర్భాశయ క్యాన్సర్ నివారణకు హ్యూమన్ పాపిలోమస్ వైరస్ వ్యాక్సిన్ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నివారణకు "హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్" ఒక మంచి అవకాశం అని, హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని , ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేయవచ్చునని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్పీవీ కార్యక్రమాన్ని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు నందు ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, 14 సంవత్సరాలు అనగా సంవత్సరాలు 1-2-2011 నుండి 28-2-2012 సంవత్సరాలలో పుట్టిన తేదీ బాలికలు అర్హులని, ములుగు జిల్లాలో 3127 బాలికలు ఉన్నారని, సింగిల్ డోస్ టికా అని, బాలికలు వ్యాక్సినేషన్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఐడి ప్రూఫ్ నిమిత్తం ఆధార్ కార్డు గాని బర్త్ సర్టిఫికేట్ గాని స్కూల్ అపార్ ఐడి కార్డు గాని తీసుకొని రావాలని దీనితోపాటు బాలికల తల్లిదండ్రుల అనుమతి ఉండాలని అల్పాహారము చేసి రావాలని వివరించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ , ఏరియా హాస్పిటల్ ఏటూర్ నాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ ఎం అండ్ హెచ్ ఎన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ రాయిని గూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ అనేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య చికిత్స అందించాలి

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**







**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 05 (పీపుల్స్ న్యూస్)** :ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర పరీక్ష గది, వృద్ధాప్య వార్డు, పెడియాట్రిక్ వార్డు, ల్యాబొరేటరీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని, ఎంత మంది డాక్టర్ లు ఉన్నారని, ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఉన్న వార్డు లను కలియ తిరిగారు. ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, మంచి ఆహారం పెడుతున్నారా అని ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలని సూచించారు. పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతం గా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. చంద్రశేఖర్, డాక్టర్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అశేష భక్త జనంతో కన్నుల పండుగగా కోటంచ జాతర బ్రహ్మోత్సవాలు..

**మొన్న రాత్రి పెద్ద రథోత్సవం ఊరేగింపులో కలెక్టర్ రాహుల్ శర్మ.**





**రేగొండ,మార్చి5(పీపుల్స్ న్యూస్):**కోటంచ జాతర బ్రహ్మోత్సవాలు భక్తుల తాకిడితో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి పెద్ద రథోత్సవ, అమ్మవార్ల గజవాహన సేవలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రథం ముందు కొబ్బరికాయ కొట్టిన కలెక్టర్ జిల్లా పోలీస్ యంత్రాంగం, అధికారులు ఆలయ నిర్వాహకులు ఈవో మహేష్, ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు లతో భక్తులతో కలిసి పెద్ద రథోత్సవాన్ని ఊరేగింపుగా ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షిణలు కావించి జాతర ఉత్సవాలను ప్రారంభించారు. ఊరేగింపు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలుకగా కలెక్టర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నాయినేని సంపత్ రావు శాలువాతో కలెక్టర్ రాహుల్ శర్మను ఘనంగా సన్మానించగా,ఆలయ ప్రధాన అర్చకులు తూర్పాటి శ్రీనివాస ఆచార్య, పూజలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎస్పి సంపత్ రావు, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు ఉత్సవ కమిటీ సభ్యులు గూడిపల్లె సర్పంచి కొలుగోరి రాజేశ్వరరావు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పెద్ద రథోత్సవ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా జాతర ప్రాంగణంలో డీఎస్పీ సంపత్ రావు నేతృత్వంలో సిఐలు మలేష్ యాదవ్, కరుణాకర్ రావు, ఎస్సైలు రాజేష్ , త్రిలోక్ నాథ్ సాకపురం దివ్య ల పోలీసులు పాల్గొని బందోబస్తు పర్యవేక్షణ చేస్తున్నారు. కాగా భక్తులకు వైద్య పరంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, డాక్టర్ రూపేష్ ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహిస్తున్నారు. స్థానిక కార్యదర్శి అమూల్య సర్పంచి చావటి మొగిలి ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించడంలో నిమగ్నమైనారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కోటంచ జాతర బందోబస్తులో పోలీసులు పహారా..



**రేగొండ,మార్చి 5 (పీపుల్స్ న్యూస్):**గత నాలుగు రోజుల నుంచి కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో పోలీస్ పహార మధ్యన భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఏడు భక్తులు అధిక సంఖ్యలో జాతరకు రానున్న నేపథ్యంలో ముందస్తుగా డి.ఎస్.పి సంపత్ రావు నేతృత్వంలో పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బందితో పాటు చిట్యాల గణపురం సిఐలు మల్లేష్ యాదవ్, కరుణాకర్ రావు సూచనలు మేరకు రేగొండ ఎస్సై రాజేష్, త్రిలోక్ నాథ్, గోరి కొత్తపల్లి ఎస్సై సాకపురం దివ్య ల మేరకు జాతరలో ఎలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా, భక్తుల సౌకర్యం కల్పించిన క్యూ లైన్ పద్ధతిన స్వామి వారి దర్శనానికి వచ్చే అవకాశం కల్పిస్తూ క్రమ పద్ధతి నా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తుల ఇక్కట్లను తొలగించడంలో నిమగ్నం అవుతున్నారు. పోలీసు పరిచయాలు ఉన్న క్యూలైన్ పాటించాలని ప్రతి భక్తునికి సూచిస్తూ స్వామివారి దర్శనాన్ని సౌలభ్యం చేస్తున్నారు. గురువారం జాతరలో రద్దీ కొంత పెరగనున్న దృష్ట్యా గోరి కొత్తపల్లి ఎస్సై దివ్య ఆలయ ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ భక్తులను క్యూబ్ పద్ధతి పాటించాలని సూచనలు చేస్తూ గస్తీ చేపట్టారు.


# ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శిగా అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి.



**ఖమ్మం /మార్చ్5/(పీపుల్స్ న్యూస్)** అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శిగా ఇటీవల నియమితులయ్యారు. ది బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు అసఫ్ అలీ లామ చేతుల మీదుగా ఖమ్మంలో గుగ్గిళ్ళ దివ్యమూర్తి ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. తదనంతరం దివ్యమూర్తిని జిల్లా అధ్యక్షులు శాలువాతో ఘనంగా సత్కరించారు .బుద్ధుడు యొక్క చరిత్ర, బౌద్ధ స్థూపాల గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అని ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు తెలియజేశారు. 2027 డిసెంబర్ 28 వరకు ఈ పదవీ కాలం ఉంటుందని సొసైటీ సభ్యులు తెలియజేశారు. ఈ పదవి రావడం తనకు సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మానం జరగడం సంతోషంగా ఉందని దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 122 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కట్టెకోల వెంకటేశ్వర్లు,ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిరోజ్‌గూడలో బీఆర్ఎస్ నాయకుడు రాజ్‌కుమార్ తండ్రి మృతి...

**-- కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ : మార్చి 05 (పీపుల్స్ న్యూస్)**సైబరాబాద్ కమిషన రేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాజ్‌కుమార్ తండ్రి మరణించడం పట్ల బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఫిరోజ్‌గూడలోని రాజ్‌కుమార్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజ్‌కుమార్‌ను ధైర్యం చెబుతూ ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆవుల రవీందర్ రెడ్డి ప్రార్థించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాడి యాదయ్య, ఎడ్ల సదానంద్, ఎడ్ల ప్రభాకర్, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

# ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.**





**పటాన్ చెరు, మార్చి 5 (పీపుల్స్ న్యూస్) :** రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి ఫేజ్ 1 లో గల మసీదే మహమ్మదీయా లో ఏర్పాటు చేసిన ఇస్తారు విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు పట్టణంలో ఈ నెల 13 న నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముస్లిం సోదరులందరూ భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ఎండి మెహబూబ్, మొయిన్, పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి....

**రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ఖమ్మం / మార్చి05/(పీపుల్స్ న్యూస్ ):**ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం తిరుమలాయపాలెంలో పర్యటించి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సుమారు 26 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 39 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో 26 కోట్ల వ్యయంతో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. గిరిజనులు అధికంగా ఉండే ఈ మండలం లో ఎటువంటి అత్యవసర వైద్య సహాయానికి అయినా ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ ప్రసవాలకు అవసరమైన వసతులు కల్పించి స్టాఫ్ నియామకం చేశామని అన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లా ఆసుపత్రిని మరిపించే విధంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుం దన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, ఆసుపత్రిలో వైద్యులు అర్థ రాత్రి వెళ్ళినా అందుబాటులో ఉంటారనీ నమ్మకం కల్పించాలని అన్నారు. వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, ఇటీవలే ఇల్లెందు, చర్ల , పినపాక పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రులు పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిందని, అక్కడ సిబ్బంది మంచి పని తీరుతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని అన్నారు. కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో ఆసుపత్రి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వైద్యులు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే వైద్య సిబ్బందికి ప్రత్యేక బహుమతులు పాలేరు నియోజకవర్గంలో అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండు 100 పడకల ఆసుపత్రులను నిర్మించడంతోనే వైద్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి కావాలని, వైద్య శాఖలో పనిచేసే సిబ్బంది తిరుమలాయపాలెం హెడ్ క్వార్టర్ లో నివసించాలని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రులను నిరంతరం తనిఖీ చేస్తూ, వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. 39 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ. డా. చందు నాయక్, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, ఎంపీడీఓ సిలాబ్ సాహెబు, తహసిల్దార్ విల్సన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో నూతన జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభం

**-- ప్రజలకు తక్కువ ధరల్లో మందులు అందుబాటులోకి**
**-- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**బాలానగర్ : మార్చ్ 5 (పీపుల్స్ న్యూస్)**ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బోయినపల్లి డివిజన్ పరిధిలోని ఆర్.ఆర్. నగర్‌లో జనరిక్ మెడికల్ షాప్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాన్య ప్రజలు అధిక ధరల మందులు కొనలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో జనరిక్ మెడికల్ షాపులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. బ్రాండెడ్ మందులతో పోలిస్తే జనరిక్ మందులు తక్కువ ధరల్లో లభించడంతో పాటు అదే స్థాయి నాణ్యత కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి మెడికల్ షాపులు ఎంతో దోహదపడతా యని చెప్పారు. ప్రభుత్వం కూడా ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడానికి పలు చర్యలు చేపడుతోంద ని ఆయన వెల్లడించారు. జనరిక్ మెడికల్ షాపుల ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఎత్తున ఉపశమనం లభిస్తుందని అన్నారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, నాయకులు బల్వంత్ రెడ్డి, మక్కల నర్సింగ్ యాదవ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై మెడికల్ షాప్ ప్రారంభాన్ని స్వాగతించారు.

# రూడా మేస్త్రి నగర్ లో ఇఫ్తార్

**పాల్గొన్న 2000 మంది ముస్లిం సోదరులు.**
**రూడా మేస్త్రి నగర్‌లో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు**











**కుత్బుల్లాపూర్ : మార్చి 5 (పీపుల్స్ న్యూస్):**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని రూడా మేస్త్రి నగర్‌లో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకుడు జహంగీర్ భాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో సుమారు 2000 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఉపవాసం విరమించుకునే సమయానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన జహంగీర్ భాయ్ మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సౌహార్దాన్ని పెంపొందించే పవిత్ర సమయమని తెలిపారు. ఇలాంటి ఇఫ్తార్ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది. రూడా మేస్త్రి నగర్‌లో ఘనంగా ఇఫ్తార్ వేడుకలుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రూడా మేస్త్రి నగర్‌లో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకుడు జహంగీర్ భాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో సుమారు 2000 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఉపవాసం విరమించుకునే సమయానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన జహంగీర్ భాయ్ మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సౌహార్దాన్ని పెంపొందించే పవిత్ర సమయమని తెలిపారు. ఇలాంటి ఇఫ్తార్ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. రూడా మేస్త్రి నగర్‌లో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రూడా మేస్త్రి నగర్‌లో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకుడు జహంగీర్ భాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో సుమారు 2000 మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఉపవాసం విరమించుకునే సమయానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన జహంగీర్ భాయ్ మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సౌహార్దాన్ని పెంపొందించే పవిత్ర సమయమని తెలిపారు. ఇలాంటి ఇఫ్తార్ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది.

# ఓ వ్యక్తి హత్య కేసులో ముగ్గురికి 10 ఏళ్ల జైలు శిక్ష.

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 05, (పీపుల్స్ న్యూస్ ) :** అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో తమ్ముడిని హత్య చేసిన ముగ్గురికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించారు. 2016లో మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు తీర్పు వెలువరించిందని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు.మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేంద్ర ప్రసాద్ మిశ్రా (29), ధర్మేంద్ర ప్రసాద్ మిశ్రా (45), బీరేంద్ర ప్రసాద్ మిశ్రా (37) అన్నదమ్ములు మాదాపూర్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో అద్దె గదిలో నివాసం ఉండేవారు. 18 నవంబర్ 2016న వీరి మధ్య జరిగిన గొడవలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రాపై ముగ్గురు నిందితులు కత్తి , కిటికీ గాజు పలకతో దాడి చేశారు. ఈ దాడిలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రా గొంతు వద్ద తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అనంతరం పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ఈ కేసులో విచారణ పూర్తి చేసిన రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు ౧× అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి. సి. పావని నిందితులు ముగ్గురినీ దోషులుగా తేల్చి, ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని డీసీపీ తెలిపారు.

శుక్రవారం, మార్చి 06, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బౌరంపేటలో ప్రభుత్వ భూమి కబ్జా..?

- ప్రైవేట్ ల్యాండ్ అంటూ ప్లాట్ల విక్రయం -- చర్యలు ఎక్కడ?
- అధికారులకు 80 ప్లాట్స్ ఇచ్చినట్లు ప్రచారం.
- దిల్ సంస్థకు అప్పజెప్పినట్లు అధికారులు ప్రకటన









**కుత్బుల్లాపూర్ : మార్చ్ 5 (పీపుల్స్ న్యూస్)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్--గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని బౌరంపేట గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్వే నెంబర్ 472లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఆక్రమించి, దానిని ప్రైవేట్ ల్యాండ్గా ప్రచారం చేస్తూ ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, సదరు కబ్జారాయుడు ఇప్పటికే ఆ భూమిని చిన్న చిన్న ప్లాట్లుగా మార్చి పదుల సంఖ్యలో అమ్మకాలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూమి అని తెలిసినా కూడా ప్రైవేట్ భూమిగా చూపిస్తూ అమాయక ప్రజలకు విక్రయాలు చేస్తున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటితో ఆగకుండా, ఆ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారం. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఇలా కబ్జాకు గురవుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని వారు విక్రయాలు చేస్తున్న వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కోరుతున్నారు.

**అధికారులపై కూడా ప్రచారం చేస్తున్న కబ్జారాయుడు.**


బౌరంపేటలోని సర్వే నంబర్ 472లో ఉన్న ప్రభుత్వ భూమిపై కబ్జా చేసిన కబ్జారాయుడు రెవెన్యూ అధికారులకు 80 ప్లాట్లు ఇచ్చానని, అందువల్ల అధికారులు తనపై ఎలాంటి చర్యలు తీసుకోరని ప్రజల్లో ప్రచారం చేసుకుంటున్నాడని సమాచారం. ఈ ప్రచారం కారణంగా ప్రభుత్వ యంత్రాంగం పై కూడా అవినీతి ఆరోపణలు వినిపించే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండగా, నిజంగా ప్రభుత్వ భూమి కబ్జా జరిగిందా? అధికారులకు ప్లాట్లు ఇచ్చినట్లు చేస్తున్న ప్రచారంలో ఎంత వరకు నిజం ఉంది? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రెవెన్యూ అధికారులు ఈ ఆరోపణలపై వెంటనే స్పందించి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారు? ప్రభుత్వ భూమిని రక్షించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా సర్వేనెంబర్ 472లో ఉన్న ప్రభుత్వ భూమిని దిల్ సంస్థకు కేటాయించినట్లు అధికారులు ప్రకటించడం గమనార్హం. అయినప్పటికీ కబ్జాకు గురవుతున్న ఈ భూమిని ఎవరు రక్షిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## 'ఆయన అకౌంట్ హైజాక్ చేసి ఉండొచ్చు'- నీతీశ్ రాజ్యసభకు వెళ్లడంపై జేడీయూ కార్యకర్తల నిరసనలు



**బిహార్ :** బిహార్ సీఎం పదవిని వదిలి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లడాన్ని జేడీయూ పార్టీ నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. నీతీశ్ రాజ్యసభకు వెళ్లొద్దని, బిహార్ సీఎంగానే కొనసాగాలని కోరుతున్నారు. ఈ క్రమంలో పట్నాలోని నీతీశ్ నివాసం వెలుపల నిరసన చేపట్టారు. బిహార్కు మరెవరూ సీఎంగా వద్దని, నీతీశే ఉండాలని నినాదాలు చేశారు. ఆయన అకౌంట్ను ఎవ్వరైనా హైజాక్ చేసి ఉండొచ్చని అంటున్నారు. దీంతో బిహార్లో మరోసారి రాజకీయ వేడి రాజు కుంది. నీతీశ్ కుమారుడు నిశాంత్ రాజ్యసభకు వెళ్లాలి : జేడీయూ నేతజేడీయూ నాయకుడు రాజీవ్ రంజన్ పటేల్, పార్టీ కార్యకర్తలు పట్నాలోని నీతీశ్ కుమార్ నివాసం ఎదుట నిరసన చేపట్టారు. నీతీశ్ నాయకత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నీతీశ్ రాజ్యసభకు వెళ్లడాన్ని వ్యతిరేకించారు. బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశే ఉండాలని కోరుతున్నారు. ఈ క్రమంలో జేడీయూ నేత రాజీవ్ రంజన్ పటేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మేము నీతీశ్ కుమార్ను బిహార్ ముఖ్యమంత్రిగా మాత్రమే చూడాలనుకుంటున్నాం. నీతీశ్ రాజ్యసభకు వెళ్లడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఆయన కుమారుడు నిశాంత్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని కోరుకుంటున్నాం" అని రాజీవ్ రంజన్ పటేల్ తెలిపారు. 'నీతీశ్ నిర్ణయాన్ని వ్యతిరేకించం'అయితే నీతీశ్ కుమార్ ఏదైనా నిర్ణయం తీసుకుంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు దాన్ని వ్యతిరేకించరని జేడీయూ నేత సంజయ్ సింగ్ అన్నారు. "రాజ్య సభకు వెళ్లాలని నీతీశ్ నిర్ణయం తీసుకుని ఉంటే మేము ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించలేం. కానీ రాష్ట్ర ప్రజలు నీతీశ్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నారు. " అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు.

## ఇరాన్ నౌకను అమెరికా కూలిస్తే ఇండియాకు ఏం సంబంధం.. ఈ ఘటనలో మన బాధ్యత ఎంత..?



**శ్రీలంక :** శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌకను అమెరికన్ సబ్మెరైన్ కూల్చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఇండియన్ ఓషన్ (హిందూ మహాసముద్రం)లో జరిగింది. పైగా ఇరాన్ నౌక ఇండియా నుంచి తిరిగి వెళ్తుండగా ఈ దాడి జరిగింది. దీంతో ఈ ఘటనలో ఇండియాపై కొందరు విమర్శలు చేస్తున్నారు. ఇండియాకు చెందిన జలాల్లో నౌకను అమెరికా కూల్చేస్తుంటే ఇండియా ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ నౌక ఇండియా నుంచి వెళ్తుండగా ఈ ఘటన జరగడంతో మరింత వివాదంగా మారింది. కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.భారత చేతగానితనం వల్లే మన సరిహద్దు ప్రాంతాల్లో అమెరికా వచ్చి దాడులు చేస్తోందని విమర్శిస్తున్నారు. అయితే, ఈ అంశంపై నిపుణులు క్లారిటీ ఇస్తున్నారు. ఈ ఘటనకు, ఇండియాకు ఏం సంబంధం లేదని, ఇండియా భాధ్యత ఎంతమాత్రం లేదని అంటున్నారు. ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా గత నెలలో విశాఖపట్నం వచ్చింది. 74 దేశాలకు చెందిన యుద్ధ నౌకలు ఇక్కడికొచ్చాయి. అమెరికా మాత్రం ఈ నావికా విన్యాసాల్లో పాల్గొనలేదు. ఇక్కడ జరిగిన నావికా విన్యాసాల్లో ఇరాన్ నౌక పాల్గొని, తిరిగి వెళ్తుండగా అమెరికన్ సబ్మెరైన్ కూల్చేసింది. ఇది జరిగింది ఇండియన్ ఓషన్లోనే అయినా.. అది భారత ప్రాదేశిక జలాలకు సంబంధించింది కాదు. శ్రీలంక నుంచి 40 నాటికన్ మైళ్ల దూరంలో నౌకను అమెరికా పేల్చింది. కారణం.. ఈ ప్రదేశం భారత సముద్ర భాగానికి సంబంధించినది కాదు. అది అంతర్జాతీయ జలమార్గం. ఇక్కడ ఇండియాకు ఎలాంటి హక్కూ ఉండదు. ఈ సముద్రానికి మన ఇండియా పేరే పెట్టినప్పటికీ, దీనిపై మనకు పూర్తి ఆధిపత్యం ఉండదు.అంటే ఘటన జరిగిన జలాల్లో నిబంధనల ప్రకారమే మనకు హక్కు ఉంటుంది. ఈ సముద్రం 70 మిలియన్ల చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగి ఉంది. ఇందులో ఇండియా ఒక్కటే కాకుండా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలు వ్యాపించి ఉన్నాయి. అందువల్ల ఇండియా మాత్రమే ఈ సముద్ర జలాలకు యజమాని కాదు. అంతర్జాతీయ నిబంధనల్ని అనుసరించి మాత్రమే ఇండియా వ్యవహరిస్తుంది. శ్రీలంకకు సమీపంలో, ఆ దేశ ఆర్థిక జోన్లో జరిగిన ఘటన ఇది. అందువల్ల భారత్కు ఏం సంబంధం లేదనేది నిపుణుల మాట. పైగా ఈ నౌకకు సంబంధించి ఎలాంటి రక్షణా సాయాన్ని ఇరాన్ కోరలేదు. ఒకపక్క యుద్ధం జరుగుతున్న సమయంలో ఆ నౌక ఇండియా జలాలను వదలాల్సింది కాదనేది మరికొందరి వాదన. ఇండియా తీరంలోనే ఉండుంటే ఈ దాడి తప్పే అవకాశం ఉండేదని కొందరి అభిప్రాయం.

## భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు- అయినా మోదీ మౌనమే వహిస్తారా?

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమె రికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఇరాన్కు చెందిన ఆ యుద్ధనౌక విశాఖపట్నంలో జరిగిన మిలన్ 2026, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026 (ఐఎఫ్ఆర్) సైనిక విన్యాసాల్లో పాల్గొనేందుకే భారత్కు వచ్చిందని రాహుల్ తెలిపారు. ఆ నౌక భారత్ నుంచి ఇరాన్కు తిరిగి వెళ్తుండగా మార్గం మధ్యలో అమెరికా జలాంతర్గా మి ముంచేసిందని చెప్పారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు.'మోదీ వ్యూహాత్మక స్వతంత్రను సరెండర్ చేశారు'ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చా రని మండిపడ్డారు. ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్ప టిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాం తంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్కు చెందిన హార్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు.'ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు'భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్



ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

## 3 వేల కోట్ల ఖర్చుతో మరో 5 ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కొనుగోలు



**న్యూఢిల్లీ:** భారత అమ్ములపొదిలోకి మరిన్ని ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ రానున్నాయి. రష్యా తయారీకి చెందిన మిస్సైల్ రక్షణ వ్యవస్థను రెట్టింపు చేసుకోవాలని భారత్ యోచిస్తున్నది. దీనిలో భాగంగా మరో అయిదు కొత్త ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ను కొనుగోలు చేసేందుకు భారత్ ఆసక్తిగా ఉన్నది. సుమారు 63 వేల కోట్ల ఖర్చుతో 5 ఎస్-400 డిఫెన్స్ సిస్టమ్స్ను కొనే ప్రతిపాదనకు రక్షణ శాఖ కార్యదర్శి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. డిఫెన్స్ ప్రొక్యూర్మెంట్ బోర్డు నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదనపు 5 ఎస్-400 డిఫెన్స్ సిస్టమ్స్తో.. భారత్ వాటి సంఖ్యను రెట్టింపు చేసుకోనున్నది.2018లో సుమారు 5.4 బిలియన్ల డాలర్లతో 5 ఎస్-400 సిస్టమ్స్కు భారత్ ఆర్డర్ ఇచ్చింది. ఇప్పటి వరకు మూడు సిస్టమ్స్ డెలివరీ అయ్యాయి. ఈ ఏడాది చివరి వరకు మరో రెండు సిస్టమ్స్ భారత్కు అందనున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఎస్-400 సిస్టమ్స్ అప్పగింత ఆలస్యం అవుతున్నది. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎస్-400 సిస్టమ్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు కొలిక్కి గత ఎన్నికల కంటే 3 స్థానాలు ఎక్కువ

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార డీఎంకే – కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటుపై క్లారిటీ వచ్చేసింది. పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది. అలాగే ఒక రాజ్యసభ సీటు ను కేటాయించింది. 2021లో ఎన్నికలతో పోలిస్తే, ఈసారి కాంగ్రెస్కు 3 సీట్లు పెరిగాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తమిళనాడులో 25 స్థానాల్లోనే పోటీ చేసింది. అయితే ఈ సీట్ల పంపకంపై తాము సంతృప్తిగా ఉన్నట్లు టీఎన్సీసీ చీఫ్ సెల్వపెరుంతగై అన్నారు.సీట్ల పంపకాల కోసం చర్చిచే ందుకు బుధవారం సమావేశం జరిగిందని పార్టీ నాయకులు ఒక ప్రకట నలో తెలిపారు. ' 2026 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంప కాల కోసం సమావేశం జరిగింది . ఈ సమావేశంలో డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే సెల్వపెరుంతగై మధ్య చర్చలు జరిగాయి. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అల యన్స్ భాగమైన కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో 28 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించారు. అలాగే రాబోయే రాజ్యసభ ఎన్నికలో ఒక సీటు కాంగ్రెస్కు కేటాయించాలని కూడా అంగీకరించారు' అని ప్రకటనలో పేర్కొన్నారు.బుధవారం డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాల యంలో జరిగిన రెండవ రౌండ్ సీట్ల పంపకాల చర్చల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ చర్చలకు కాంగ్రెస్ వైపు నుంచి ఏఐసీసీ ఎన్నికల ఇన్ఛార్జ్ గిరీశ్ చోదంకర్, కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయ కుడు రాజేశ్ కుమార్, ఏఐసీసీ కార్యదర్శి నివేదిత్ ఆల్వా సహా సీనియర్ నాయ^ులు హాజరయ్యారు. డీఎంకే వైపు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కనిమొళి కరుణానిధి కూడా హాజరయ్యారు.ఈ సమావే శం తర్వాత కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సెల్వపెరుంధగై మీడియా మాట్లా డారు. 'డీఎంకే కూటమిలోని కాంగ్రెస్?కు 28 అసెంబ్లీ సీట్లు, ఒక రాజ్య సభ సీటును కేటాయించారు. రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో హైకమాండ్ తర్వలోనే ప్రటిస్తుంది. ఇక డీఎంకేతో పొత్తు చర్చల లో ఎటువంటి ఆలస్యం లేదు. మేం రెండు లేదా మూడు సార్లు చర్చలు జరిపాం. ఇతర పార్టీలు కూడా రెండు లేదా మూడు సార్లు పొత్తు చర్చలు జరిపాయి. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నాం. అందుకు తగ్గట్టుగానే ఒప్పందంపై సంతకం చేశాం. మేం సంతృప్తి చెందాం.

## భారత్ పోర్టులు అమెరికా వాడుతోందంటూ దుష్ప్రచారం అవాస్తవాలని విదేశాంగ శాఖ స్పష్టం

**న్యూ ఢిల్లీ :** ఇరాన్పై దాడులు చేయడానికి అమెరికా తమ నౌకాశ్రయాలను వాడుకుం టోందంటూ వస్తున్న వార్త లను భారత్ తీవ్రంగా ఖండి ంచింది. అమెరికాకు చెందిన వన్ అమెరికా న్యూస్ నెట్వర్క్ ఛానెల్కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో అమెరికా ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మాక్గ్రెగర్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీటుగా స్పంది ంచింది. ఆ ఇంటర్వ్యూలో డగ్లస్ మాక్గ్రెగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయమని, తమ హార్బర్లన్నీ నాశన మయ్యాయని తాము ఇప్పుడు భారత్, భారతీయ నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోందని, ఇది ఏమాత్రం ఆదర్శప్రాయం కాదని పేర్కొన్నారు.మరోవైపు దీనిపై భారత విదేశాంగ శాఖ ఫ్యాక్ట్చెక్ ఖాతా ఎక్స్ వేదికగా స్పందించింది. ఈ వాదనలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన, కల్పిత వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని నెటిజన్లను హెచ్చరించింది. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న ఘర్షణల పట్ల భారత్ ఇప్పటికే తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచవద్దని, పౌరుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని పక్షాలను కోరింది.శనివారం ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో 86 ఏళ్ల సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో మధ్యప్రాచ్యం అల్లకల్లోలంగా మారి ంది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులతో దాడులు చేసింది. మంగళవారం రాత్రి హిందూ మహాసముద్రంలో అమెరికా జలాంతర్గామి ప్రయోగించిన టార్పెడో దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోయి 80 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. భారత్లో స్నేహపూర్వక పర్యటన అనంతరం తిరిగి వెళ్తున్న ఇరాన్కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా నౌక ఈ దాడికి గురైంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా జలాంతర్గామి ఒక ఉపరితల నౌకపై దాడి చేయడం ఇదే తొలిసారి.

# శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!



అత్రి మహర్షి అనసూయ దంపతులకు త్రిమూర్తుల అంశతో జన్మించిన వరపుత్రుడు శ్రీ దత్తాత్రేయ స్వామి. దత్తాత్రేయ స్వామి జ్ఞానానికి, యోగానికి, గురుతత్వానికి చిహ్నం. దత్తాత్రేయ స్వామిని ఆరాధించడం వల్ల జ్ఞానం, ఆరోగ్యం, ఆత్మశాంతి లభిస్తాయని నమ్మకం. దత్త క్షేత్రాలు దర్శించడం ద్వారా, శ్రీ గురు చరిత పారాయణ చేయడం వల్ల దత్తాత్రేయ స్వామి ప్రసన్నుడవుతాడు. ఈ సందర్భంగా మన దేశంలో వెలసిన ప్రముఖ దత్తక్షేత్రాలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**దత్త క్షేత్రాలు**

దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో వెలసిన అవధూత క్షేత్రాలను దత్త క్షేత్రాలు అంటారు. ఈ దత్త క్షేత్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయో చూద్దాం.ప్రథమ దత్తావతార క్షేత్రం - పిఠాపురం

దత్తుని ప్రథమ అవతారమైన శ్రీ పాద శ్రీ వల్లభుడు జన్మించిన ప్రదేశం పిఠాపురం. ప్రముఖ దత్త క్షేత్రంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ఈ ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలో వెలసి ఉంది.

**కురుపురం**

దత్తుని ప్రథమ అవతారమైన శ్రీపాద వల్లభులు తపస్సు చేసిన స్థలం కురుపురం కూడా ప్రసిద్ధ దత్త క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రం హైదరాబాద్, కర్నూలు మార్గంలో ప్రయాణం చేసేటప్పుడు దేవరకొండ సమీపంలో వెలసి ఉంది.

**గోకర్ణం**

దత్తుని ప్రథమ అవతారమైన శ్రీపాద వల్లభులు గోకర్ణ క్షేత్రంలో కూడా తపస్సు ఆచరించినందున ఈ క్షేత్రం కూడా ప్రముఖ దత్త క్షేత్రంగా వింది. ఈ క్షేత్రం కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీకు సమీపంలో ఉంది.

**రెండో దత్త అవతార క్షేత్రం- కరంజా**

దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో రెండో అవతారమైన శ్రీ నృసింహ సరస్వతి స్వామి జన్మించిన పవిత్ర ప్రదేశం 'కరంజా' కూడా ప్రముఖ దత్త క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. ఈ క్షేత్రం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో వెలసి ఉంది దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో రెండో అవతారమైన శ్రీ నృసింహ సరస్వతి స్వామి వారు 12 సంవత్సరాలు తపస్సు చేసిన పవిత్ర స్థలం నర్సోబావాడి కూడా ప్రసిద్ధ దత్త క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రం మహారాష్ట్రలోని కొల్హాపూర్ నుంచి మీరజ్ వెళ్లే మార్గంలో వెలసి ఉంది.

**గాణగాపుర్**

శ్రీ నృసింహ సరస్వతి స్వామి వారు 23 సంవత్సరాలు నివసించి, తపస్సు ఆచరించిన పవిత్ర స్థలం గాణగాపుర్. ఈ క్షేత్రంలో శ్రీ గురుని నిజ పాదుకలు దర్శించుకోవచ్చు. ఇక్కడ బీమా అమరజా నదుల సంగమ స్నానం పరమ పవిత్రం. ఈ క్షేత్రం కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా నుంచి 40 కిలోమీటర్ల దూరంలో వెలసి ఉంది.

**ఔదుంబర్**

శ్రీ నృసింహ సరస్వతి స్వామి వారు చాతుర్మాస వ్రతం ఆచరించిన పవిత్ర స్థలం ఔదుంబర్ ప్రసిద్ధ దత్త క్షేత్రంగా ఖ్యాతి చెందింది. ఈ క్షేత్రం మహారాష్ట్రలో ఉంది.

**మీరజ్**

శ్రీ నృసింహ సరస్వతి స్వామి వారు కొంతకాలం తపస్సు చేసిన స్థలం మీరజ్ కూడా దత్త క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రం మహారాష్ట్రలోని కొల్హాపుర్ మార్గంలో ఉంటుంది.

**శ్రీశైలం**

శ్రీ నృసింహ సరస్వతి స్వామి వారు అంతర్ధానమైన పవిత్ర ప్రదేశం శ్రీశైలం. ఈ ప్రదేశాన్ని దర్శించడం చాలా దుర్లభమని అంటారు. అయితే నియమ నిష్టలతో శ్రీ గురుచరిత్ర పారాయణ చేసి, మనసులో దత్తనామ స్మరణ చేస్తూ ప్రయాణం చేస్తే దత్తాత్రేయ స్వామి అనుగ్రహంతో ఇక్కడకు చేరుకోవచ్చు. ఈ క్షేత్రం ఆంద్రప్రదేశ్ కర్నూలు జిల్లాలో ఉంది.

**మూడో దత్తావతార క్షేత్రం - మాణిక్య నగర్**

దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో మూడో అవతారం మాణిక్య ప్రభువులు. ఈయన వెలసిన పుణ్యక్షేత్రం మాణిక్య నగర్ పవిత్ర దత్త క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో శ్రీ మాణిక్య ప్రభువుల వారి సమాధి, ప్రభువుల వారి సంస్థానం దర్శించుకోవచ్చు. ఈ క్షేత్రం కర్నాటక గుల్బర్గా నుంచి హైదరాబాద్ వచ్చే మార్గంలో హుమ్నాబాద్?కి దఉన్నది. మాణిక్యనగర్ దత్త భక్తులు తప్పక చూడవలసిన క్షేత్రం.

**నాలుగో దత్తావతార క్షేత్రం- అక్కల్ కోట**

దత్తాత్రేయ స్వామి అవతార పరంపరలో నాలుగో అవతారం స్వామి సమర్ధగా వ్యవరించే శ్రీ అక్కల్ కోట మహారాజ్ స్వామి వెలసిన పవిత్ర క్షేత్రం అక్కల్ కోట. ఈ క్షేత్రంలో అక్కల్ కోట మహారాజు సమాధి మందిరాన్ని దర్శించుకోవచ్చు. ఈ క్షేత్రం షోలాపూర్ మార్గంలో ఉంది.

**అయిదో దత్తావతార క్షేత్రం-షిర్డీ సాయి మందిరం**

దత్తాత్రేయ అవతార పరంపరలో ఐదో అవతారంగా భావించే షిర్డి సాయి నాథుడు వెలసిన దివ్య క్షేత్రం షిర్డీ ప్రముఖ దత్త క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఉంది. గిరినార్దత్తాత్రేయ స్వామి పవిత్ర పాదుకలు వెలసి ఉన్న గిరినార్ క్షేత్రంలో దత్త పాదుకలు కలవు. ఈ క్షేత్రం గుజరాత్ రాష్ట్రంలో ఉంది. గిరినార్ అనే పేరుకు తగ్గట్టు కొండపై వెలసిన ఈ దత్త క్షేత్రానికి చేరుకోవడానికి 10,000 మెట్లు అధిరోహించాలి. ఎంతో మహిమగల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో కొండపై ఉన్న దత్త పాదుకలు దర్శిస్తే దత్త అనుగ్రహం తప్పక లబిస్తుందని భక్తుల నమ్మకం. ఒక క్రమపద్ధతిలో ఈ దత్త క్షేత్రాలన్నీ దర్శిస్తే దత్తాత్రేయ స్వామి అనుగ్రహంతో జ్ఞానముక్తి వైరాగ్యాలు పొందవచ్చు.

ఓం శ్రీ దత్తాత్రేయ స్వామినే నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# 17 లక్షల ఏళ్ల క్రితం నిర్మించిన 'రామసేతు'- ఇప్పటికీ సముద్రం అడుగున ఉందా?



ఫిబ్రవరి 13, శుక్రవారం విజయ ఏకాదశి. త్రేతాయుగంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం ఇదే రోజున శ్రీరాముడు లంకానగరంపై దండెత్తడానికి బయల్దేరాడు. శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం ఇదే రోజున సముద్రపై శ్రీరాముడు వానరసేన సహాయంతో నిర్మించిన రామసేతు పూర్తయింది. ఈ సందర్భంగా పురాణాలలో వివరించిన రామసేతు నిజంగా ఉందా? లేకుంటే ఇది కల్పన మాత్రమేనా! పురాణాలు ఏమి చెబుతున్నాయి? శాస్త్రజ్ఞులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర షయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

శ్రీరామ వనవాసంత్రేతాయుగంలో దశరథ మహారాజు జ్యేష్ఠ పుత్రుడైన శ్రీరాముడు పితృవాక్య పరిపాలన కోసం 14 సంవత్సరాలు తన ధర్మపత్ని సీతాదేవి, ప్రియ సోదరుడు లక్ష్మణునితో కలిసి వనవాసానికి వెళ్తాడు. దండకారణ్యంలో జనస్థానంలో రావణాసురుడు మాయోపాయంతో సీతాదేవిని అపహరిస్తాడు. సీతాదేవిని అన్వేషిస్తూ శ్రీరాముడు అనేక ప్రాంతాలు తిరుగుతూ కిష్కింధకు చేరుతాడు. అక్కడ వానర రాజు సుగ్రీవునితో మైత్రి చేసుకుని వానర వీరుడు ఆంజనేయుని సహాయంతో సీతమ్మ జాడను కనిపెడతాడు.

రామసేతు నిర్మాణంలంకలో రావణుని చెరలో ఉన్న సీతాదేవిని క్షేమంగా తిరిగి తీసుకు రావడం కోసం శ్రీరాముడు వానర సేన సహాయంతో సముద్రంపై వారధి నిర్మిస్తాడు. అదే రామసేతు! త్రేతాయుగంలో మాఘ బహుళ ఏకాదశి రోజు ఈ వారధి నిర్మాణం పూర్తయి రాముడు లంకపై దండెత్తడానికి బయలుదేరుతాడు. అందుకే ఈ ఏకాదశికి విజయ ఏకాదశి అని పేరు వచ్చింది. అయితే రాముడు నిర్మించిన రామసేతు ఇప్పటికీ సముద్రం అడుగున భద్రంగా ఉండటాన్ని గమనించవచ్చు. ఇందులో వాస్తవేలేమిటో ఇప్పుడు చూద్దాం.

రామసేతు ఉనికి నిజమే!తమిళనాడులోని రామేశ్వరంకు సమీపంలోని పంబన్ దీవికి, శ్రీలంకలోని మన్నార్ దీవికి మధ్య సముద్రంలో ఉండే వంతెన రామసేతు. భారతీయులు దీనిని రామసేతు అని పిలిస్తే, శ్రీలంక ప్రజలు మాత్రం అడాంగ పాలం అని అంటారు. దీనినే ఆడమ్స్ బ్రిడ్జి అని కూడా పిలుస్తారు. పురాణాల ప్రకారం రామాయణంలోని యుద్ధకాండలో రామసేతు ప్రస్తావన ఉంది. ఈ వారధి వయసు 17 లక్షల సంవత్సరాల ఉండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారుసముద్రగర్భంలో రామసేతుక్రీస్తుశకం 9వ శతాబ్దం వరకు పర్షియన్లు ఈ వంతెనను 'సేతు బంధై' అని పిలిచేవారు.

రామేశ్వరంలోని ఆలయ రికార్డుల ప్రకారం 1480 వరకు తుఫాను వల్ల ధ్వంసమయ్యే వరకు సముద్ర మట్టానికి పైన ఉండేది. తరువాత ఇది సముద్రంలో మునిగి పోయింది.శాస్త్రవేత్తలు ఏమంటున్నారు?

ఇస్రోకు చెందిన జోధ్‌పూర్, హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల ప్రకారం భారత్, శ్రీలంక మధ్య రామసేతు కాల్పనికం కాదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రకటించింది. ఎందరో హిందువుల విశ్వాసానికి ఇది ఊతమిచ్చింది.సున్నపురాతి నిర్మాణంభారత్‌లోని తమిళనాడు శ్రీలంక మధ్య 29 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ వంతెన ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్లు నిర్ధారించారు. రామేశ్వరం ద్వీపానికి ఆగ్నేయంగా ఉన్న ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయవ్య దిశ వరకు విస్తరించి ఉందని తెలిపింది. దీనిని సున్నపురాతితో నిర్మించారని, ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగిందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

విజయ సిద్ధిశ్రీరాముడు స్వయంగా నిర్మించిన రామసేతు దర్శించడానికి ప్రస్తుతం వేలాది మంది యాత్రికులు రామేశ్వరం ద్వీపానికి తరలి వెళున్నారు. ఈ విజయ ఏకాదశి రోజు శ్రీరాముడు నిర్మించిన రామసేతును దర్శించినా, స్మరించినా విజయం ప్రాప్తిస్తుందని విశ్వాసం.


జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఈ నెంబర్ ప్లేట్ ఉంటే దేశంలో ఎక్కడైనా ప్రయాణించవచ్చు! - ఎలా పొందాలో తెలుసా




ఉద్యోగరీత్యా కొందరు వేర్వేరు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ నివసిస్తుంటారు. లేదంటే కొద్ది వ్యవధిలోనే ట్రాన్స్?ఫర్?? అవుతూ ఉంటారు. కాగా ఇలా రాష్ట్రం? మారిన ప్రతిసారీ తమ పర్సనల్? బండిని రీ-రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉంటుంది. దీనికి అదనపు ఖర్చుతోపాటు సమయం కూడా వృథా అవుతుంది. అయితే, భారత్? సిరిస్ నెంబర్ ప్లేట్ తీసుకుంటే ఈ సమస్య నుంచి ఈజీగా బయటపడవచ్చు. స్టేట్? మారినా కూడా వాహనం రీ-రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరం ఉండదు. ఇంతకీ బీహెచ్ సిరీస్ అంటే ఏంటి? దీనివల్ల లాభాలేంటి? అర్హులెవరు? బీహెచ్ సిరీస్ నంబర్ ప్లేట్‌ను ఎలా పొందాలి? అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.బీహెచ్ సిరీస్ అంటే ఏమిటి?: భారత్? సిరీస్? నెంబర్? ప్లేట్? సేవను రోడ్డు రవాణా, రహదారి మంత్రిత్వశాఖ 2021లో ప్రారంభించింది. వేర్వేరు రాష్ట్రాల్లో పనిచేసే ఉద్యోగుల వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈజీ చేసేందుకు దీనిని ప్రవేశపెట్టింది. రాష్ట్రాల వారీగా రిజిస్ట్రేషన్ అయిన నెంబర్ ప్లేట్లతో పోలిస్తే బీహెచ్ సిరీస్ నెంబర్ ప్లేట్ కాస్త భిన్నంగా ఉంటుంది. దీనిలోని అంకెల అమరిక కూడా వేరుగా ఉంటుంది. ముందుగా రిజిస్ట్రేషన్ చేసిన సంవత్సరం, బీహెచ్ సిరీస్, రిజిస్ట్రేషన్ నంబర్, సెగ్మెంట్? ఆధారంగా 2 ఆంగ్ల అక్షరాలు ఉంటాయి. ఉదాహరణకు 23 దీఎ 3282ాాదీ అనేది ఒక కారు నంబర్ అనుకుంటే.. ఈ వాహనం 2023లో భారత్ సిరీస్‌లో రిజిస్టర్ అయినట్లు అర్థం. 3282 అంకెలు రిజిస్ట్రేషన్ నంబర్. చివరి ఆంగ్ల అక్షరాలను ర్యాండమ్‌గా కేటాయిస్తారు. బీహెచ్ సిరీస్ వల్ల లాభాలుఒక స్టేట్ రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ ఉన్న వాహనంతో మీరు వేరే రాష్ట్రంలో నివసించడానికి వెళ్లినట్లయితే సంవత్సరం లోపు మీ వాహన రిజిస్ట్రేషన్‌ను మార్చుకోవాలి. అదే బీహెచ్ సిరీస్ తీసుకుంటే దేశమంతటా చెల్లుబాటవుతుంది. మళ్లీ విడిగా రిజిస్ట్రేషన్? అవసరం ఉండదు. స్టేట్? మారినా ఇబ్బంది ఉండదు. ఒకవేళ మీరు వాహనాన్ని వేరే రాష్ట్రాల వ్యక్తులకు అమ్మాలని అనుకున్నా ఇబ్బంది ఉండదు.ఈ సిరీస్? నెంబర్? ప్లేట్? ఉంటే ప్రమాదాలు, దొంగతనం జరిగినప్పుడు యజమానిని ఈజీగా గుర్తించవచ్చు. స్టేట్ నెంబర్ ప్లేట్‌తో కొత్త కారు కొన్నప్పుడు 15 సంవత్సరాల రోడ్డు ట్యాక్స్? చెల్లించాల్సి ఉంటుంది. అదే బీహెచ్ సిరీస్ తీసుకున్నట్లయితే రెండేళ్లకోసారి రోడ్డు పన్ను చెల్లించాలి.ఈ నెంబర్? ప్లేట్? పొందడానికి ఎవరు అర్హులు?కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుప్రభుత్వం లేదా ప్రైవేట్? బ్యాంక్ ఉద్యోగులురక్షణ సిబ్బంది, పరిపాలనా సేవల ఉద్యోగులుప్రైవేటు ఎంప్లాయీస్? కూడా ఈ నెంబర్? ప్లేట్? కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వారు పనిచేసే సంస్థ కనీసం నాలుగు రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజిస్టర్ అయి ఉండాలి.కావాల్సిన పత్రాలుఅఫీషియల్ ఐడీ కార్డ్ఈ సిగ్నేచర్ డిజైన్ కింద ఉన్న బ్లాంక్-ఆఫ్ ఎయిర్ డ్యామ్‌పై కూడా కనిపిస్తుంది. కారు మల్టీ-బీమ్ ాజుణ హెడ్‌లైట్లు, ణాాలు, స్పోర్టీగా కనిపించే బంపర్ ఈ విభాగం డిజైన్‌ను మరింత అందంగా తీర్చిదిద్దుతాయి. సైడ్ ప్రొఫైల్ గురించి మాట్లాడుకుంటే, స్లాబసిరీస్? నెంబర్? ప్లేట్? సేవను రోడ్డు రవాణా, రహదారి¯-సైడెడ్ డిజైన్?ను ఎలక్ట్రికల్?గా పనిచేసే వెనుక తలుపులతో హైలైట్ చేశారు. ఇవి డోర్ హ్యాండిల్‌ను లాగడం ద్వారా తెరుచుకుంటాయి/మూసిపోతాయి.భారత్?లో ప్రారంభించిన ఇండియా-స్పెక్ మోడల్‌లో డ్యూయల్-టోన్ 18-అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉన్నాయి, ఇవి ఎ-క్లాస్ భారీ పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటే కొంచెం చిన్నవిగా కనిపిస్తాయి, అయితే కొన్ని అంతర్జాతీయ మార్కెట్లలో 19-అంగుళాల ఎంపిక కూడా అందుబాటులో ఉంది.కొత్త మెర్సిడెస్ ఎ-క్లాస్ ఫీచర్లు: దీని ముందు సీట్లు పవర్డ్ అండ్ వెంటిలేషన్‌ను కలిగి ఉంటాయి. డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే, సెంట్రల్ టచ్‌స్క్రీన్ రెండూ 12.3 అంగుళాలు, రెండోది వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో అండ్ యాపిల్ కార్‌ప్లేను అందిస్తోంది. క్యాబిన్ క్లైమేట్ కంట్రోల్, డోర్ అండ్ యాంబియంట్ లైటింగ్ కోసం ఫిజికల్ కంట్రోల్స్?ను కలిగి ఉంది. మెర్సిడెస్ దీనిలో కెమెరాలతో కూడిన డ్రైవర్-మానిటరింగ్ సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేసింది. దీని భద్రతా ఫీచర్లలో ఏడు ఎయిర్‌బ్యాగులు, ×ూాఫీ×ఴ యాంకర్లు, ఆటో-హోల్డ్‌తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, 360-డిగ్రీల కెమెరా సెటప్, ఆటో-డిమ్మింగ్ రియర్‌వ్యూ మిర్రర్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, టైర్-ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, హిల్-స్టార్ట్ అసిస్ట్ ఉన్నాయి. ఈ ఎ-క్లాస్ యూరో చీజూ్రా క్రాష్ టెస్ట్ ఫుల్ 5-స్టార్ రేటింగ్‌ను పొందింది.ఆధార్ కార్డ్ాన్ కార్డ్వాహన పత్రాలువాహన కాలుష్య ధ్రువీకరణ పత్రం (పీయూసీ) ప్రైవేట్ ఉద్యోగులైతే ఫారం 60ఎలా దరఖాస్తు చేసుకోవాలి? వెహికల్? ఓనర్? ఝుష్ట్రుఅ పోర్టల్లో లాగిన్ అయి దరఖాస్తు చేసుకోవచ్చు.ఆథరైజ్డ్ ఆటోమొబైల్ డీలర్ ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు.రవాణాశాఖ అధికారులు వివరాలు పరిశీలించి బీహెచ్ ప్లేట్‌ను మంజూరు చేస్తారు.ఆర్టీవో నుంచి ఆమోదం పొందిన తర్వాత మోటారు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

# మీకూ తల వెనుక భాగంలో తరచూ నొప్పి వస్తుందా? జాగ్రత్త.. ఇది దేనికి సంకేతమంటే



తలనొప్పి సర్వసాధారణం. కొన్నిసార్లు నొప్పి తల ముందు భాగం మధ్యలో, కొన్నిసార్లు మొత్తం తలలో, ఇంకొన్ని సందర్భాల్లో తల వెనుక భాగంలో ఇలా రకరకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఈ తలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బిపి) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు. కాబట్టి అధిక రక్తపోటు, తలనొప్పి మధ్య సంబంధం ఏమిటి? ఇలా ఎందుకు జరుగుతుంది? దానిని ఎలా గుర్తించాలి? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం డాక్టర్ అజిత్ జైన్ దీని గురించి మాట్లాడుతూ.. ఎవరికైనా ఒకటి లేదా రెండుసార్లు అధిక రక్తపోటు సమస్య తలెత్తితే అది తల వెనుక భాగంలో నొప్పిని కలిగించదు. కానీ రక్తపోటు 180/120 ఎఎంన్త్ర కంటే ఎక్కువగా పెరిగితే ఖచ్చితంగా తలనొప్పికి కారణమవుతుంది. ఈ పరిస్థితిని వైద్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. రోగిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి. కొన్ని సందర్భాల్లో రక్తపోటులో స్వల్ప పెరుగుదల కూడా తల వెనుక భాగంలో నొప్పిని కలిగిస్తుందితలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బిపి) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు..అధిక రక్తపోటు వల్ల కలిగే తలనొప్పి ఎలా ఉంటుంది?తల వెనుక భాగంలో నొప్పి, భారంగా ఉంటుంది.తలనొప్పితో పాటు అస్పష్టమైన చూపు కూడా ఉంటుంది.

తలతిరగడవాంతులుతల వెనుక భాగంలో నొప్పికి కారణమేమిటి?

సాధారణంగా రక్తపోటు పెరిగినప్పుడు.. అది మెదడులోని రక్త నాళాలపై ఒత్తిడి తెస్తుంది. దీనివల్ల తలనొప్పి వస్తుంది. చాలా సందర్భాలలో తల వెనుక భాగంలో తరచుగా నొప్పి వస్తుంది. కానీ చాలా సందర్భాలలో తల నొప్పి ఉండకపోవచ్చు. అధిక రక్తపోటు లక్షణాలను సులభంగా గుర్తించడంలో విఫలం చెందడం వల్ల సమస్య తీవ్రతరం అవుతుంది. కానీ ఇలా విస్మరిండం అంత మంచిది కాదు. తల వెనుక భాగంలో నొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

# ప్రజలను ముంచే ..మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూదరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా



వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

---

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**● దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే ● అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు**



**వాషింగ్టన్,మార్చి5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

## మరోమారు సోనూసూద్ ఉదారత



**ముంబై,మార్చి5:** కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

## తగ్గేదే లేదంటున్న ఇరాన్


**ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు**

**మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్**

**చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు**




**టెహ్రాన్,మార్చి5:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్-చైనా ఒప్పందం



చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధా లు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనాఆయుధవిక్రయాలను మరింత నియంత్రించాయి.

## మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వయోపరిమితి 62 సంవత్సరాలు పెంచాలి : సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్



**రాయదుర్గం ప్రతినిధి ఫిబ్రవరి 5** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వయో పరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కార్మికులతో కలిసి మార్చి 6 7 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులపాటు రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నట్లు తెలియజేస్తూ మున్సిపల్ అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, 60 సంవత్సరాలు నిండి విధుల నుండి తొలగిస్తున్న కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఆ ఉద్యోగాన్ని ఇచ్చి ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. పట్టణ జనాభా కనుగుణంగా ప్రస్తుతం ఉన్న కార్మికులతో పాటు అదనంగా మరో 70 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆప్కాస్ నుండి కాకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వారికి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలను వీరికి అమలు చేయాలని,+ూ =ు చీూ 15,16ప్రకారం్రా=జ వేతనాలు ఇవ్వాలని, కరువు భత్యం, మధ్యంతర భృతి ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కై జరుగుతున్న ఈ దీక్ష లను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాగరాజు మరియు మున్సిపల్ వర్కర్స్ అన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు రాము మల్లేష్ తిప్పేస్వామి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మనాయుడు దశ-దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 5:**జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలెం 9వ వీధికి చెందిన అనుమాల బ్రహ్మనాయుడు దశ-దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు పల్లె బోయిన ఉమారామ్, బరిగెల వినోద్, 8వ వార్డు అధ్యక్షులు అదిమళ్ళ అబ్రహం, మారిశెట్టి అనిల్ కుమార్, తదితరులు నివాళులర్పించారు.

## సునీల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 5** వత్సవాయి మండలం, చిన్నమోదుగుపల్లి గ్రామం నందు పాతవేమవరం గ్రామానికి చెందిన బలవంతపు యేసుబు-దేవకృపావరం కుమారుడు సునీల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మార్తి రామకృష్ణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగరావు, నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు పూర్ణకంటి బాబురావు, మండల అనుబంధ విభాగల అధ్యక్షులు పల్లె బోయిన ఉమారామ్ యాదవ్, బరిగెల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు తొలి పొంగళ్ళు సమర్పించే ఆచారం లో భాగంగా మొట్ట మొదటి బోనం ఎత్తుకొని పొంగళ్ళు సమర్పించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ





**ఎన్టీఆర్ జిల్లా మార్చి5** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈరోజు న, శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా చిన్న తిరునాళ్లలో శ్రీతిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవాలయంలో అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం మాదిగలు తొలి పొంగళ్ళు సమర్పించే ఆచారం లో భాగంగా మొట్ట మొదటి బోనం ఎత్తుకొని పొంగళ్ళు సమర్పించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన స్థానిక మాదిగ గ్రామ పెద్దలకు, మహిళలకు... జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వివిధ మండల గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు,మరియు కృష్ణ మాదిగ నీ ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి దేవాలయ మరియు తిరుపతమ్మ అమ్మవారి చరిత్రను అన్నగారికి వివరించిన దేవాలయ చైర్మన్ కి వారి సిబ్బందికి,జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మార్పీఎస్. ఎమ్మెస్ పి మరియు అనుబంధ సంఘాల కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము. సామాజిక ఉద్యమ నమస్కారాలతో చింతిరాల గోపి మాదిగ ఎమ్మార్పీఎస్ జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్

## భవానీ ప్రసాద్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ .



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 5**వాత్సవాయి గ్రామంలోని ఈరోజు వత్సవాయి వాసవి కళ్యాణ మండపం నందు గంగవల్లి గ్రామానికి చెందిన దేవబత్తుని అంజయ్య మనవడు భవానీ ప్రసాద్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ . ఈ కార్యక్రమంలో మల్లెల గాంధీ తొండేపు జగన్మోహన్ రావు వడ్లమూడి రాంబాబు పెద్ది రామారావు కట్టా వేణు తదితరులు పాల్గొన్నారు

# సరైన గుర్తింపులేని హీరోలు - అంకితభావం కలిగిన దంత వైద్యులు

### (06 మార్చి "జాతీయ దంత వైద్యుల దినోత్సవం" సందర్భంగా)

హృదయంలో ఊటగా ఎగిసిపడిన ఆనంద తరంగాలు చిరునవ్వు రూపంలో బయట పడతాయి. మనకు నచ్చిన వారితో మనసారా నవ్వడం ఓ అద్భుత అవకాశం. పకపక నవ్వితే నోటి దుర్వాసన వస్తుందేమో అంటూ వెనక్కి తగ్గడం సహజంగానే జరుగుతుంది. నోటి దుర్వాసన, పంటి అపరిశుభ్రతల మూలంగా పౌరసమాజంలో ముందుకుపోలేక, వెనక్కి తగ్గలేక సందిగ్ధంలో మునిగిపోతుంటాం. నోటి పరిశుభ్రత, దంతాల ఆరోగ్య పరిరక్షణలకు మనం తగు జాగ్రత్తలు తీసుకోవడం, దంత లేదా నోటి అనారోగ్యం కలిగితేనే డెంటిస్టును లేదా దంత వైద్యున్ని సంప్రదిస్తాం. వైద్య వృత్తిలో తగు ప్రాధాన్యం లేని దంత వైద్యుల సేవలను సమాజం తగు రీతిలో గుర్తించలేదు. అలాంటి దంత వైద్యులు అజ్ఞాత హీరోల వలె సమాజంలో "అన్‌సంగ్ హీరోల" వలె విలువైన సేవలను అందిస్తున్నారు.

జాతీయ దంత వైద్యుల దినోత్సవం:

నోరు, దంతాలు, చిగుర్ల ఆరోగ్య పరిరక్షణలో అవిశ్రాంత సేవలను అందిస్తున్న డెంటిస్టుల అమూల్య సేవలను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 మార్చిన "జాతీయ దంత వైద్యుల దినోత్సవం" లేదా "నేషనల్ డెంటిస్ట్ డే"ను పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది. దంతాలు, చిగుర్లు, నోటి పరిశుభ్రత కొరవడితే పలు రకాలైన అనారోగ్యాలు కలగడం, పంటి నొప్పులు బాధ పెట్టడం జరిగినపుడు దంత ఆరోగ్య పరిరక్షణ, నోటి పరిశుభ్రత, చిగుర్ల ఆరోగ్యం లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం, తొలి దశలోనే రోగనిర్ధారణ చేయడం, తగు చికిత్సలు అందించడం, ముందు జాగ్రత్తలు లాంటి అతి విలువైన సేవలను డెంటిస్టులు కల్పిస్తున్నారు. నోటి, దంత ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన, వ్యాధుల నివారణ, దంత అనారోగ్యాల చికిత్సలు, కాస్మటిక్ డెంటిస్ట్రీ, సంపూర్ణ ఆరోగ్య సిద్ధి లాంటి లక్ష్యాలను ఛేదించడంలో దంత వైద్యులు అంకితభావంతో అమూల్య సేవలను అందిస్తున్నారు.

దంత పరిశుభ్రతకు పాటించాల్సిన జాగ్రత్తలు:

నిత్యం రెండు సార్లు ఉదయం నిద్ర లేచిన తర్వాత, రాత్రి నిద్రకు ముందు తప్పనిసరిగా దంతాలను సాఫ్ట్ బ్రష్‌తో శుభ్రం చేసుకోవడం, ఆహార ఆహారానికి మధ్య ఏ రకమైన ఆహారం తీసుకోకపోవడం, దంతాల్లో ఆహారం చిక్కుకోకుండా జాగ్రత్త పడడం లేదా చిక్కుకున్న వాటిని శుభ్రం చేసుకోవడం, నాలుకను శుభ్రం చేయడం, తిన్న తర్వాత నోటిని జాగ్రత్తగా శుభ్రం చేసుకోవడం లేదా నీటితో గట్టిగా పుక్కిలించి ఉంచేయడం, ప్రతి 3 లేదా 4 మాసాలకు ఒకసారి టూత్ బ్రష్‌ను మార్చి వేయడం, ఓరల్ సెక్స్‌లో తగు రక్షణ తీసుకోవడం, ఆడుతున్న సమయాల్లో మౌత్ గార్డ్‌లను వాడడం, గర్భవతులు తప్పనిసరిగా ప్రసవానికి ముందు దంత వైద్యుల సలహాలు తీసుకోవడం, ఏడాదికి కనీసం ఒక్కసారైనా దంత వైద్యులను సంప్రదించడం, పోషకాహారం తీసుకోవడం, అతి శీతల పదార్థాలకు దూరంగా ఉండడం, పొగాకు లాంటి దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు దంత ఆరోగ్యాలకు పునాదులుగా పని చేస్తాయి. అంకితభావంతో అమూల్య సేవలను అందిస్తున్న డెంటిస్టులకు కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో సన్మానాలు చేయడం, ఉచిత దంత వైద్య శిబిరాలను నిర్వహించడం, కృతజ్ఞతాపూర్వకంగా కానుకలు అందజేయడం, డెంటిస్టు వద్దకు వెళ్లడానికి ప్రణాళికలు వేసుకోవడం, విద్యాలయాల్లో అవగాహనలు కల్పించడం లాంటి కార్యక్రమాలను జాతీయ దంత వైద్యుల దినం వేదికగా చేయవచ్చు.ప్రతి ఏట 09 ఫిబ్రవరిన అంతర్జాతీయ దంత వైద్యుల దినం కూడా పాటించడం జరుగుతోంది. నేటి డిజిటల్ యుగం లో దంత వైద్యం నవ్య టెక్నాలజీలను ఆకళింపు చేసుకొని చికిత్సా పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులను స్వతం చేసుకుంటున్నది. మన ఆరోగ్యకర చిరునవ్వుకు కారణమైన తెర వెనుక హీరోలుగా దంత వైద్యులు చేస్తున్న సేవలకు తగు రీతిలో కృతజ్ఞతలు తెలియజేయడం మన కనీస ధర్మం. పౌర సమాజ నోటి శుభ్రతే లక్ష్యంగా డెంటిస్టులు చేస్తున్న సేవలను గుర్తించి మన కృతజ్ఞతలను, మన అభిమానాలను వారి పై కుమ్మరిద్దాం, ఆరోగ్యకర చిరునవ్వులతో మన జీవితాలను అనుక్షణం ఆస్వాదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# చిట్వేల్‌లో 'ఈ-బైక్స్' విప్లవం.. షోరూమ్‌ను ప్రారంభించిన రూపానంద రెడ్డి!

**- రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌తో కలిసి ప్రారంభోత్సవం**
**- పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలే శరణ్యం: కుడా ఛైర్మన్**
**- అట్టహాసంగా 'ఎకో మోటివ్ మోటార్స్' షోరూమ్ ప్రారంభం**

**చిట్వేల్, మార్చి 5;** పర్యావరణ హితమైన రవాణా దిశగా చిట్వేల్ పట్టణం మరో అడుగు ముందుకు వేసింది. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సద్గురు ఎంటర్ప్రైజెస్, ఎకో మోటివ్ మోటార్స్ ఈ-బైక్స్ గ్రాండ్ షోరూమ్‌ను రైల్వే కోడూరు నియోజకవర్గ చిట్వేల్ లో టీడీపీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి,గురువారం ఘనంగా ప్రారంభించారు. నిర్వాహకులు గోపిదేశి ప్రసాద్, భాను ప్రకాష్, పిడుగు ప్రసాద్‌ల ఆహ్వానం మేరకు ఆయన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశారు.రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు కలిసి ముక్కా రూపానంద రెడ్డి రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. అనంతరం షోరూమ్‌లో





ప్రదర్శించిన వివిధ రకాల ఎలక్ట్రిక్ బైకులను వారు పరిశీలించి, వాటి పనితీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ ఖర్చుతో, కాలుష్యం లేకుండా ప్రయాణించే వీలుండటాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ.. పెరుగుతున్న ఇంధన ధరల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు సామాన్యులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. "పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఎకో మోటివ్ మోటార్స్ వంటి సంస్థలు స్థానికంగా అందుబాటులోకి రావడం వల్ల యువతకు ఉపాధితో పాటు, ప్రజలకు ఆధునిక సాంకేతికత అందుతుంది" అని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో రాణిస్తున్న స్థానిక యువతను ఆయన ప్రోత్సహించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఎన్డీయే కూటమికి చెందిన కీలక నాయకులు, పట్టణ ప్రముఖులు, స్థానిక వ్యాపారవేత్తలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిట్వేల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ షోరూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# ముందస్తు అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలి

**రాయదుర్గం ఫిబ్రవరి 5:**రాయదుర్గం లో ముందస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఈ రోజు M.E.O - 1 మహమ్మద్ ఇర్మాద్ గారికి పీడీ ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అనంతరం పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ, అకాడమిక్ ప్రారంభం కాక మునుపే విచ్చలవిడిగా అక్రమంగా ముందస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి, ముందస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు నోటీసులు పంపించండి, ( PDSU )ముందస్తూ అడ్మిషన్లు నిర్వహించాలని ప్రైవేట్ టీచర్ల కు ఒక్కొక్కరికి 20 లేదా 40 అడ్మిషన్లు చేయాలని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రైవేట్ పాఠశాల టీచర్లపై ఒత్తిడి చేస్తున్నారు.

ముందుగా చేరితే స్కూల్ ఫీజ్లు తక్కువగా కట్టించుకుంటాం అని విద్యార్థి తల్లి,దండ్రులకు మాయ మాటలు చెప్పి విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో జాయిన్ అయ్యేవిధంగా చేసుకుంటారు, ౹ాణూఖ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ.రాయదుర్గం నియోజవర్గంలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ముందస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు.



ముందుగా చేరితే అడ్మిషన్ ఫీజులు మరియు స్కూల్ పీజులు తక్కువగా ఉంటాయి అని తల్లిదండ్రులకు జోరుగా ప్రచారాలు నిర్వహించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ క్లాస్ టీచర్ల వైజ్ గా అడ్మిషన్లు నిర్వహించమని టీచర్లకు అటు డ్రైవర్లకు ఒత్తిడి తీసుకోవడం రావడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనలను బేఖతరు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు తమకేమో పట్టమంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. అలాంటి ప్రైవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం అడ్మిషన్లు ప్రారంభించమని ఒక సమయం ఇస్తుంది అప్పుడు మాత్రమే నిర్వహించాలని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు రాయదుర్గం విద్యాశాఖ అధికారులు నోటీసులు పంపించండి. నోటీసులు పంపించిన తర్వాత కూడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ముందస్తూ అడ్మిషన్లు ప్రచారాలు నిర్వహిస్తే ఆ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోని పక్షంలో అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు మహీంద్రా పీడీ ఎస్ యూ నాయకులు వంశీ కృష్ణ, మధు, కిరణ్, అనిల్, తిప్పేస్వామి చరణ్ తదితరులు పాల్గొన్నారు,

# పేదవాడి పాలిట 'కల్పవృక్షం'.. మన చంద్రన్న!

**-అనారోగ్య బాధితులకు 'సీఎంఆర్ఎఫ్'చెక్కుల పంపిణీ**
**-ప్రజా సంక్షేమమే ఊపిరిగా కూటమి ప్రభుత్వం**
**-ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య**

**సిద్ధవటం,మార్చి 5** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలన్నా..ఆపదలో ఉన్న కుటుంబం కోలుకోవాలన్నా అది కేవలం విజన్ ఉన్న నాయకుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య, పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ చౌరవతో, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం సిద్ధవటం మండలం మాధవరం-1 పరిధి రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చంద్రగిరి ఈశ్వరయ్య అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు



చేసుకున్నారు. దురదృష్టశాత్తు ఇటీవల ఈశ్వరయ్య మృతి చెందాడు.గురువారం ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఈశ్వరయ్య సతీమణి లక్ష్మీదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం రూ.50,901 వేల చెక్కును ఆయన స్వయంగా అందించారు.ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో 'చంద్రన్న రాజ్యము' వచ్చిన నాటి నుండి సామాన్యుడికి భరోసా పెరిగిందని కొనియాడారు. "గతంలో వైద్యం కోసం అప్పులు చేసి ఆస్తులు అమ్ముకున్న పరిస్థితి ఉండేది.కానీ నేడు, చంద్రబాబు నాయుడు బాధితుల వినతికి తక్షణమే స్పందిస్తూ, కార్పొరేట్ స్థాయి వైద్యానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ప్రజా ఆరోగ్యంపై ఆయనకు ఉన్న మక్కువకు ఈ సహాయ నిధే నిదర్శనం" అని ఆయన కీర్తించారు.కూటమి ప్రభుత్వం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తోందని, సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా సాగుతున్న ఈ ప్రయాణంలో పేదవాడి కష్టం తీర్చేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని వెంకటసుబ్బయ్య పునరుద్ఘాటించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం.. పార్టీ బలోపేతమే లక్ష్యం!

**- పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబుకు 'కాకర్ల' ఘన స్వాగతం**
**- క్షేత్రస్థాయి సమస్యలు, కార్యకర్తల ప్రాధాన్యతపై సుదీర్ఘ చర్చ**
**- త్వరలోనే చిట్వేల్‌లో భారీ పార్టీ సమావేశం**





**చిట్వేల్, మార్చి 5** :రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు చిట్వేల్ మండలంలో ఘన స్వాగతం లభించింది. గురువారం మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు ఆహ్వానం మేరకు ప్రసాద్ బాబు తొలిసారిగా వారి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి రాజకీయాలు, పార్టీ పటిష్టతపై కీలక భేటీ జరిగింది.భేటీలో నాగార్జున నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ జెండాను మోసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. మండలంలోని పలు రాజకీయ అంశాలను, పరిష్కరించాల్సిన సమస్యలను అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ప్రసాద్ బాబు సానుకూలంగా స్పందిస్తూ.. "ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.

మండలంలో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసేందుకు త్వరలోనే చిట్వేల్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రసాద్ బాబు ప్రకటించారు. ఆ సమావేశంలో కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. కొత్త పాత కలయికతో రాజంపేట పార్లమెంట్‌ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతామన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లారీ సుబ్బారాయుడు, బొక్కసం చలపతి, ఆకేపాటి వెంకట రెడ్డి, మద్దిన కోటయ్య నాయుడు, మాచినేని సుబ్బారామయ్య, మించల బాలకృష్ణ యాదవ్, పగడాల వెంకటేష్, బాలు రెడ్డియ్య, బండారు శివప్రసాద్, రాయిన సుబ్బారాయుడు, నంద్యాల ధనంజయ, కాకర్ల కోటేశ్వరరావు, తుంగా చంద్రశేఖర్, పగడాల శివ, కట్టా గిరి బాబు, గూడూరు నాగరాజు, మోసాటి సుబ్రహ్మణ్యం, కస్తూరి శివ, రాయపు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయం, సత్యవోలు గ్రామంలో ఆమె అధ్యక్షతన పెదపాడు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాల అమలు, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై సమగ్ర సమీక్షా సమావేశం.





**ఏలూరు/పెదపాడు, మర్చి 05** ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సీఈఓ, ఆర్. డబ్ల్యు. ఎస్, ఎస్.ఈ. డిప్యూటీ ఇంజినీర్‌లు, పీఆర్ ఈఈ, ఏఈ, డీఎల్‌పీఓ ఏలూరు, డిప్యూటీ ఎంపీడీవో పెదపాడు, గ్రామ సెక్రటరీ మరియు సంబంధిత శాఖల సిబ్బంది హాజరయ్యారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై, పనుల నాణ్యతపై మరియు సమయపాలనపై చైర్‌పర్సన్ గారు అధికారులను కఠినంగా ప్రశ్నించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సత్యవోలు గ్రామంలోని ఎస్. డబ్ల్యు. పి. సి. పరిశీలించిన చైర్‌పర్సన్ గారు, షెడ్డును వినియోగించకుండా వెలుపల చెత్త వేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన వసతులను నిర్లక్ష్యంగా వదిలేయడం అనేది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. వెంటనే చెత్త నిర్వహణను సక్రమంగా చేపట్టి, షెడ్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సత్యవోలు గ్రామంలోని మంచినీటి చెరువు, ఫిల్టర్ బెడ్, క్లోరినేషన్ ప్రక్రియలను స్వయంగా పరిశీలించి,త్రాగునీటి నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. ఇటీవల సత్యవోలు గ్రామంలో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ప్రభుత్వ ప్రోటోకాల్‌ను బహిరంగంగా ఉల్లంఘించడం పట్ల చైర్‌పర్సన్ శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హోదాను అవమానించే విధంగా పేరు ప్రస్తావించకపోవడం గంభీరమైన ప్రోటోకాల్ ఉల్లంఘనగా పేర్కొన్నారు. సంబంధిత అధికారుల నుండి తక్షణ వివరణ కోరడమే కాకుండా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధుల గౌరవాన్ని కాపాడటం ప్రతి అధికారికి విధి బాధ్యత అని పేర్కొన్నారు.

# ఏలూరులో క్రియా శీలక సభ్యత్వం ఉద్యమి నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్న జనసైనికులు..

**క్రియాశీలక సభ్యత్వం నమోదు ద్వారా జనసేన పార్టీని మరింత బలపరిచే దిశగా ఉద్యమిలు సమిష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేసిన రెడ్డి అప్పల నాయుడు..**





**ఏలూరు,మార్చి 05** క్రియాశీలక సభ్యత్వం మన కుటుంబానికి రక్షణ కవచమని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. గురువారం ఏలూరులో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న క్రియాశీలక సభ్యత్వ (ఉద్యమి) నమోదు శిబిరాలను ఆయన సందర్శించి, యువతకు జనసేన సభ్యత్వాలను అందజేశారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ ఉద్యమి కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో ఏలూరు జనసైనికులు ముందున్నారని, ఉద్యమి సభ్యత్వ నమోదు పురోగతిని తెలుసుకున్న ఆయన, సభ్యత్వ నమోదు విధానం, ప్రక్రియలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అలాగే సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలపై సవివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు, ప్రజల పట్ల పార్టీ తీసుకుంటున్న బాధ్యతలను, వివరించడంతో పాటు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా కలిగే రాజకీయ, సామాజిక ప్రయోజనాలను కార్యకర్తలకు ఆయన వివరించారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి ఉద్యమి సభ్యత్వాన్ని విస్తృతంగా నమోదు చేయిస్తూ, జనసేన పార్టీని మరింత బలపరిచే దిశగా సమిష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏలూరులో ఉద్యమి కార్యక్రమాన్ని ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తున్నారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో యువతను ముఖ్యంగా మహిళలను ఉద్యమీలుగా పార్టీ సభ్యత్వం ఇస్తున్నామన్నారు. ఏలూరులోనూ అత్యధికంగా ఉద్యమిలు పార్టీ కోసం పని చేస్తున్నారు. జనసేన పార్టీ బలంగా ఉందని చెప్పవలసిన బాధ్యత స్థానిక యువతపై ఉందన్నారు. మెంబర్‌షిప్ తీసుకోవడం వలన ఉద్యమిలతో పాటు వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మరో ఐదు రోజుల్లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగియనున్నాయని, ప్రతి ఒక్కరు ఈ సభ్యత్వాన్ని తీసుకోవాల్సిందిగా సూచించారు. జనసేన పార్టీని తనన కుటుంబం గా భావించి, కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా గౌరవిస్తున్న ఏకైక ప్రజా నాయకులు పవన్ కళ్యాణ్ గారు అని కొనియాడారు. యువత రాజకీయాల్లోకి రావాలి, ముఖ్యంగా మహిళలు రాజకీయ చైతన్యవంతులు కావాలన్నారు. ఏలూరులో ఉన్న స్థానిక ప్రజలు ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రమాదవశాత్తు భీమ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని, 50 డివిజన్ల లోను ఉన్న ఉద్యమీలను సంప్రదించాలన్నారు. 50 డివిజన్లోనూ మీకు ఉద్యమిలు అందుబాటులో ఉన్నారు. ఆపద సమయంలో మీ కుటుంబానికి కొండంత అండగా నిలిచే భరోసాయే ఈ జనసేన సభ్యత్వం నమోదు కార్యక్రమం అని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబడుతుందన్నారు.. ఇది కేవలం పార్టీ మెంబర్‌షిప్ కాదు మీ కుటుంబానికి రక్షణ కవచం. కార్యకర్తలు జన సైనికులు వీర మహిళల క్షేమమే జనసేన పార్టీ ప్రాధాన్యత అని, వెంటనే సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, క్రియాశీలక సభ్యత్వం నమోదు చేస్తున్న ఉద్యమి లు పాల్గొన్నారు.

# చిన్నమోదుగుపల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం

**కార్యకర్తలే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పునాదులు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 5**వత్సవాయి మండలం, చిన్నమోదుగుపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు హాజరయ్యారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...గ్రామంలో సుమారు 150 మందికి పైగా వివిధ అనుబంధ విభాగాల రూపంలో పదవులు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన వారికి ప్రతి ఒక్కరికి ఐడి కార్డు ఇస్తారు.పదవులు ఇవ్వటమే కాకుండా వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు.పార్టీ కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రతి కార్యకర్త కూటమి ప్రభుత్వ పథకాలు అభివృద్ధి చెయ్యి లేకపోవడం పై ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి.బిసంక్షేమ పక్షపాతి వారి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు పాలన ఎలా ఉందో చూసాం, నేడు పాలన ఎలా ఉందో కళ్ళ ఎదుట చూస్తున్నాం. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అని చెప్పి యువతకి నిరుద్యోగ భృతి అని 3000 భరోసా కల్పిస్తామని ఇప్పటి చెయ్యలేదు.ఎస్సీ ఎస్టీ మహిళలకు 50 ఏళ్లు దాటితే వారికి పెన్షన్ ఇస్తానని చెప్పి ఇప్పటికి కల్పించలేదు ఏ పింఛన్లు ఇవ్వలేని దౌర్భాగ్య ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని దుయ్యబట్టారు.నాడు వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే కులం మతం చూడకుండా పెన్షన్ ఇప్పించే కార్యక్రమం చేశారు అని చేశారు గుర్తు చేశారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ తిరుపతి లడ్డు అని పిచ్చిపిచ్చి మాటలతోటి ఏదేదో మాయాజాలతో మాట్లాడుతున్న పిచ్చి ప్రభుత్వం పేర్కొన్నారు.త్వరలో ఏ ఎన్నికలు వచ్చిన కార్యకర్తలు, నాయకులు అందరూ సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూత్తా శంకర్రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మార్తి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ నెలవెల్లి వెంకటప్పయ్య, నెలవెల్లి రమణయ్య, జడ్పిటిసి సభ్యులు యేసుపోగు దేవమణి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగదీష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 5** గంపలగూడెం మండలం ఊటుకూరు గ్రామం నందు జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం కాకరవాయి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తినేని శ్రీనివాస రావు-ధనలక్ష్మి కుమారుడు జగదీష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్త శంకర్రావు, కాకరవాయి గ్రామ పార్టీ అధ్యక్షులు రెళ్ల రామకృష్ణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా కార్యదర్శి ఆలపాటి ఉమా, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, దుద్దిరాలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు నేర్ల గోపాలకృష్ణ, నేర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం.





**యాడికి మార్చి 5** యాడికి మండలము, కమలపాడు రోడ్డు ,రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో వేములపాడు లో నివాసముంటున్న పులి గంగన్న, భార్య గంగ రత్నమ్మ , కుమారులు రాజు,షాలేం వీరి కుటుంబము,పెద్ద కుమారుడు రాజు 20వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు ,నిరాశ్రయులకు భోజనాల సిద్ధపరిచి ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ అన్నదానం చేశారు. రాజుతో పాటు కుళ్లాయి,కుట్టీ, రాంబాబు చిన్నపిల్లలు కూడా వచ్చారు. ఆశ్రమంలో ఉంటున్న వారంతా కూడా రాజుకి శుభాకాంక్షలు తెలియజేసి ఆ కుమారుని ఆశీర్వదించారు.ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి సైన్యాకుడుగా అనంతపురం జిల్లా సీనియర్ నాయుకులు యం పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ





**తాడపత్రి** :ఈ నెల 10వ తేదిన మందకృష్ణ మాదిగ కాజీపేట లో దళితుల ఆత్మ గౌరువ సభ విజయవంతం చేయాలని గ్రామలలో ప్రచారం చేస్తూ త్రిపురవరం గ్రామం మరియు కొత్త వేటూరు గ్రామలలో కాజీపేట మండలంప్రచారం చేసు బ్రహ్మంగారి మఠం లో జరిగిన ఇద్దరు దళిత యువకులు జంట హత్య లను నిరసిస్తూ ఈ నెల 10వ తేదిన కాజీపేట లోవేలాది మందితో జరుగునున్న దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన సభ విజయవంతం చేద్దాం యం ర్ పి స్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మాన్య మందకృష్ణ మాదిగ అన్నగారి ఆదేశాల మేరకు ఈరోజు కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం కాజీపేటలో దళితుల ఆత్మగౌరవ మహాసభ విజయవంతం చేయడానికి గ్రామ గ్రామం తిరుగుతూ ఈరోజు త్రిపురవరం గ్రామం మరియు కొత్త వేటూరు గ్రామం నందు యం ర్ పి స్. యం స్ పి మహిళలు యువ నాయకులు దళితుల ఆత్మగౌరవ మహాసభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని ఈనెల 10వ తేది కాజీపేట మండలంలో జరగబోయే దళిత ఆత్మగౌరవ సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కడప జిల్లా సీనియర్ నాయకులు నరసింహ మాదిగ కాజీపేట మండల అధ్యక్షులు కిరణ్ మాదిగ. రాప్తాడు మండలం అధ్యక్షులు వంశీ మాదిగ కాజీపేట మండల నాయకులు బాల ఓబులు మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది త్రిపురవరం గ్రామ యం ర్ పి స్. యం స్ పి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

## అంగరంగ వైభవంగా శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**రామసముద్రం,మార్చి 5** రామ సముద్రం మండలం చంబకూరు గ్రామపంచా యతీ లో జరుగుతున్నటువంటి శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు, కార్యనిర్వాహకులు స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి,శాస్త్రోక్తంగా చెంపకూరు కేంద్రంలో ఎదురుగోలు మెరివిని జరిపారు.అనంతరం శ్రీ గట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రామచంద్ర బట్టర్, శంకర స్వామి బృందంచే వేద మంత్రాలతో,అశేష జనసమూహం మధ్య కార్య నిర్వాహకుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు.అలాగే గరుడ వాహనం పై స్వామి వారు పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా దిగువపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున గట్టు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీ సీట్ల భర్తీ కొరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోండి

**-- ప్రిన్సిపాల్ మస్తాన్**

**రామసముద్రం,మార్చి5** రామసముద్రం మండలంలోని దిన్నిపల్లి గ్రామ సమీపంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి నుండి ఇంటర్ తరగతుల వరకు గల ఖాళీ సీట్ల భర్తీ కొరకు విద్యార్థులు ఈనెల 12వ తేదీ నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మస్తాన్ బి తెలిపారు.ఈ సందర్భంగా 6వ తరగతిలో 40 సీట్లు,7వ తరగతిలో 5 సీట్లు, 9వ తరగతిలో 1 సీటు, ఇంటర్ ఫస్టియర్ సీఈసీ గ్రూప్ లో 40 సీట్లు ఖాళీ కలవని, ఏప్రిల్ 1వరకు గడువు ఉంటుందని నిర్దేశిత గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు.

# డికాక్ చేసిన ఒకే ఒక్క తప్పు వరల్డ్ కప్ నుంచి సౌతాఫ్రికా అవుట్




కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 మొదటి సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్ జట్టు సంచలన విజయం సాధించింది. సౌతాఫ్రికాను 9 వికెట్ల తేడాతో మట్టికరిపించి దర్జాగా ఫైనల్లో అడుగుపెట్టింది. అయితే, ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఓటమికి ఆ జట్టు స్టార్ వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ చేసిన ఒక చిన్న పొరపాటే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. మ్యాచ్ ఆరంభంలోనే డికాక్ తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం ఆ జట్టును టోర్నీ నుంచే బయటకు పంపేసింది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది. అనంతరం టార్గెట్ ఛేదనలో న్యూజిలాండ్ ఓపెనర్లు ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. అయితే కివీస్ ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే ఒక ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. కగిసో రబడా వేసిన మొదటి బంతిని సీఫెర్ట్ భారీ షాట్ ఆడబోగా, అది టాప్ ఎడ్జ్ తీసుకుని గాల్లోకి లేచింది. ఆ సమయంలో డీప్ ఫైన్ లెగ్ వద్ద ఉన్న డెవాల్డ్ బ్రెవిస్ ఆ క్యాచ్ పట్టేందుకు సిద్ధమయ్యాడు. కానీ వికెట్ల వెనుక ఉన్న డికాక్ నేను పడతాను అంటూ అరుస్తూ వెనక్కి పరుగెత్తాడు. తీరా బంతి దగ్గరకు వెళ్లేసరికి దానిని అందుకోలేక క్యాచ్ వదిలేశాడు.నిజానికి ఆ క్యాచ్ బ్రెవిస్‌కు చాలా సులభం అయ్యేది. కానీ డికాక్ అనవసరంగా జోక్యం చేసుకోవడం వల్ల ఆ సువర్ణావకాశం చేజారింది. ఆ సమయంలో సీఫెర్ట్ కేవలం 11 పరుగుల వద్దే ఉన్నాడు. దొరికిన లైఫ్ లైన్ సీఫెర్ట్ వృధా చేయలేదు. ఆ తర్వాత రెచ్చిపోయి ఆడి 33 బంతుల్లోనే 58 పరుగులు బాదాడు. అటు ఫిన్ అలెన్ కూడా 33 బంతుల్లోనే అజేయ సెంచరీ (100లి) సాధించడంతో న్యూజిలాండ్ కేవలం 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఒకవేళ ఆ క్యాచ్ పట్టి ఉంటే కివీస్ ఒత్తిడిలో పడేదని, ఫలితం మరోలా ఉండేదని దక్షిణాఫ్రికా ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విజయంతో న్యూజిలాండ్ రెండోసారి టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. మార్చి 8న అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ పోరులో భారత్ లేదా ఇంగ్లాండ్‌తో కివీస్ తలపడనుంది. సౌతాఫ్రికా మాత్రం మరోసారి సెమీస్ గండం దాటలేక చోకర్స్ ముద్రను అలాగే ఉంచుకుంది. ఒక క్యాచ్ మ్యాచ్‌ను ఎలా మారుస్తుందో చెప్పడానికి ఈ ఘటనే ఒక నిదర్శనం.నిజానికి ఆ క్యాచ్ బ్రెవిస్‌కు చాలా సులభం అయ్యేది. కానీ డికాక్ అనవసరంగా జోక్యం పరుగుల వద్దే ఉన్నాడు. దొరికిన లైఫ్ లైన్ సీఫెర్ట్ వృధా చేయలేదు. ఆ తర్వాత రెచ్చిపోయి ఆడి 33 బంతుల్లోనే 58 పరుగులు బాదాడు. అటు ఫిన్ అలెన్ కూడా 33 బంతుల్లోనే అజేయ సెంచరీ (100లి) సాధించడంతో న్యూజిలాండ్ కేవలం 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఒకవేళ ఆ క్యాచ్ పట్టి ఉంటే కివీస్ ఒత్తిడిలో పడేదని, ఫలితం మరోలా ఉండేదని దక్షిణాఫ్రికా ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తరేస్తున్నారు.

## : 33 బంతులు.. 10 ఫోర్లు.. 8 సిక్సర్లు..కేవలం 4 డాట్ బాల్స్.. అలెన్ కొట్టిన కొట్టుడికి రికార్డులన్నీ బద్దలు




టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచం ఊహించని ఒక విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూసింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మొదటి సెమీఫైనల్‌లో న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 33 బంతుల్లోనే సెంచరీ బాది టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో అలెన్ తన జట్టును దర్జాగా ఫైనల్‌కు చేర్చడమే కాకుండా, ఎన్నో ఏళ్ల రికార్డులను తుడిచిపెట్టేశాడు.ఫిన్ అలెన్ విధ్వంసం ఏ రేంజ్‌లో సాగిందంటే.. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 10 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు బాదాడు. అయితే ఈ ఇన్నింగ్స్‌లో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అలెన్ కేవలం బౌండరీలపైనే కాకుండా సింగిల్స్, డబుల్స్ తీయడంలోనూ చాలా చురుగ్గా వ్యవహరించాడు. తను ఆడిన 33 బంతుల్లో కేవలం 4 బంతులు మాత్రమే డాట్ బాల్స్ కావడం విశేషం. అలెన్ లాంటి హిట్టర్ ఇంత తక్కువ డాట్ బాల్స్ ఆడటం ఒక రికార్డుగా చెప్పుకోవచ్చు. అయితే, ఈ విషయంలో టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ నెలకొల్పిన ఒక అరుదైన రికార్డును మాత్రం అలెన్ అందుకోలేకపోయాడు.గణాంకాల ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ లేదా ఫైనల్ మ్యాచుల్లో కనీసం 30 బంతులు ఆడిన బ్యాటర్లలో అత్యంత తక్కువ డాట్ బాల్స్ ఆడిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. 2014 సెమీఫైనల్‌లో సౌతాఫ్రికా పైనే కోహ్లీ 44 బంతుల్లో 72 పరుగులు చేసినప్పుడు, కేవలం 3 డాట్ బాల్స్ మాత్రమే ఆడాడు. ఫిన్ అలెన్ 4 డాట్ బాల్స్ ఆడటంతో కేవలం ఒక్క బంతి తేడాతో విరాట్ రికార్డును సమం చేసే అవకాశాన్ని తృటిలో కోల్పోయాడు. అయినప్పటికీ వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచుల్లో అత్యంత ప్రభావవంతమైన ఇన్నింగ్స్‌ల జాబితాలో అలెన్ రెండో స్థానానికి చేరుకున్నాడు.మ్యాచ్ విషయానికి వస్తే.. మార్చి 4న జరిగిన ఈ పోరులో సౌతాఫ్రికా నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 12.5 ఓవర్లలోనే ఊదేసింది. ఫిన్ అలెన్ సెంచరీకి తోడు మరో ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ (58) కూడా చెలరేగడంతో కివీస్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో న్యూజిలాండ్ రెండోసారి టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ రికార్డుల సెంచరీతో ఫిన్ అలెన్ ఇప్పుడు క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారాడు.

## వాంఖడే వార్..







ముంబైలోని వాంఖడే స్టేడియం నేడు ఒక హై-వోల్టేజ్ పోరాటానికి సిద్ధమైంది. టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌లో భారత్, ఇంగ్లాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. బ్యాటర్లకు స్వర్గధామం లాంటి ఈ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అసలు మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించేది మాత్రం బౌలర్లే. భారత్-ఇంగ్లాండ్ మధ్య జరిగిన గత టీ20 రికార్డులను పరిశీలిస్తే, ఇరు జట్ల బ్యాటర్లను వణికించిన ఐదుగురు బౌలర్లు ఈ మ్యాచ్‌లో కీలకం కానున్నారు. వీరిలో ఎవరి మ్యాజిక్ వాంఖడేలో పండుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 1. క్రిస్ జోర్డాన్ ఇంగ్లాండ్ స్టార్ పేసర్ క్రిస్ జోర్డాన్ పేరు వింటే భారత బ్యాటర్లకు కొంచెం వణుకు పుట్టడం ఖాయం. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ఇతను వేసే ఖచ్చితమైన యార్కర్లు, తెలివైన స్లోయర్ బంతులు వికెట్లను టార్గెట్ చేస్తాయి. 2017 నుంచి 2024 వరకు భారత్‌పై 16 మ్యాచ్‌ల్లో ఏకంగా 24 వికెట్లు పడగొట్టాడు. అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. వాంఖడే వంటి చిన్న మైదానంలో జోర్డాన్ బౌలింగ్ ఇంగ్లాండ్‌కు ప్రధాన బలం. 2. హార్దిక్ పాండ్యా టీమిండియా గబ్బర్ సింగ్ హార్దిక్ పాండ్యా కేవలం బ్యాట్‌తోనే కాదు, బంతితోనూ ఇంగ్లాండ్‌ను ముప్పుతిప్పలు పెడుతుంటాడు. కీలకమైన బ్రేక్-త్రూలు అందించడంలో హార్దిక్ తర్వాతే ఎవరైనా. ఇంగ్లాండ్‌పై ఇప్పటివరకు 19 ఇన్నింగ్స్‌ల్లో 19 వికెట్లు తీశాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలగడం, ఇబ్బంది పెట్టడం ఇతని శైలి. సెమీస్ లాంటి బిగ్ మ్యాచ్‌లో హార్దిక్ స్పెల్ టీమిండియాకు చాలా ముఖ్యం. 3. వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం అదిరిపోయే ఫామ్‌లో ఉన్న వరుణ్ చక్రవర్తి, తన మిస్టరీ స్పిన్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లకు చుక్కలు చూపించేందుకు సిద్ధమయ్యాడు. బంతిని ఏ వైపు తిప్పుతాడో తెలియక ఇంగ్లీష్ ప్లేయర్లు తలలు పట్టుకుంటున్నారు. కేవలం 5 మ్యాచ్‌ల్లోనే 14 వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తన వేరియేషన్స్‌తో బ్యాటర్లను బురిడీ కొట్టించగలడు. వాంఖడే పిచ్‌పై స్పిన్ తిరిగితే వరుణ్ ఆపడం ఎవరితరం కాదు. 4. ఆదిల్ రషీద్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఇంగ్లాండ్ జట్టుకు ఒక నమ్మకమైన బౌలర్. మిడిల్ ఓవర్లలో పరుగుల వేగాన్ని తగ్గించడంలో ఇతను దిట్ట. భారత్‌పై ఇప్పటివరకు 14 వికెట్లు పడగొట్టాడు. వికెట్ తీయకపోయినా, డాట్ బాల్స్ వేస్తూ బ్యాటర్లపై ఒత్తిడి పెంచుతాడు. భారత బ్యాటర్లు రషీద్‌ను ఎలా ఎదుర్కొంటారనే దానిపైనే మన గెలుపు ఆధారపడి ఉంటుంది. 5. యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుత జట్టులో లేకపోయినా, ఇంగ్లాండ్‌పై యుజ్వేంద్ర చాహల్ రికార్డు చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. చారిత్రక 6 వికెట్ల స్పెల్ ఇంగ్లాండ్‌ను ఇప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. ఇంగ్లాండ్‌పై 16 వికెట్లు తీశాడు. ఒకే మ్యాచ్‌లో 25 పరుగులిచ్చి 6 వికెట్లు తీసిన రికార్డు ఇతని సొంతం. గాల్లో బంతిని ఫ్లైట్ చేస్తూ బ్యాటర్లను షాట్లకు ప్రేరేపించి వికెట్లు తీయడం చాహల్ స్టైల్.

# ఆదాయపు పన్నులో ఈ 8 రకాల నోటీసుల గురించి మీకు తెలుసా మీకు కూడా వచ్చిందా




: భారతదేశంలో ఆదాయపు పన్ను రిటర్న్ (దాఖలు చేసే వ్యక్తులకు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుతాయి. ఈ నోటీసులను వివిధ కారణాల వల్ల పంపవచ్చు. ప్రతి నోటీసుకు వేరే అర్థం ఉంటుంది. అందువల్ల భయపడాల్సిన అవసరం లేదు. అదనపు సమాచారం లేదా స్పష్టత కోసం ఆదాయపు పన్ను శాఖ కూడా చాలా నోటీసులను పంపుతుంది. అందుకే ప్రతి నోటీసు ఉద్దేశ్యం భిన్నంగా ఉంటుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 142(1) నోటీసు: మీ రిటర్న్‌లో చేసిన క్లెయిమ్‌లకు మద్దతుగా పన్ను అధికారి అదనపు సమాచారం లేదా పత్రాలను కోరినప్పుడు ఆదాయపు పన్ను సెక్షన్ 142(1) నోటీసు పంపుతుంది. మీరు దాఖలు చేసిన రిటర్న్‌కు సంబంధించి శాఖ అదనపు సమాచారం కోరినప్పుడు ఈ పరిస్థితి తలెత్తుతుంది. అదనంగా ꭗ= దాఖలు చేయడంలో విఫలమైనందుకు కూడా ఈ నోటీసు పంపుతుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 133(6) నోటీసు: మీ ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించిపోయినప్పుడు, మీరు ఇంకా మీ ఐటీఆర్ దాఖలు చేయనప్పుడు ఆదాయపు పన్ను విభాగం 133(6) నోటీసు పంపుతుంది. మీ ఐటీఆర్‌లో మీ ఆదాయం సరిగ్గా నివేదించబడనప్పుడు లేదా మీ ఖర్చులు మీ ఆదాయం కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు కనిపించినప్పుడు కూడా నోటీసు రావచ్చు.మీరు ఇలా చేశారంటే ప్రతి నెల మీ అకౌంట్లో రూ.5000 జమ.ఆదాయపు పన్ను సెక్షన్ 143(1) నోటీసు: ఆదాయపు పన్ను సెక్షన్ 143(1) నోటీసులో మీరు దాఖలు చేసిన రిటర్న్‌లోని లెక్కలతో దాని ఆదాయ లెక్కలు సరిపోతాయో లేదో శాఖ మీకు తెలియజేస్తుంది. ఈ నోటీసు తరచుగా సమాచారం కోసం మాత్రమే అందజేస్తారు.ఆదాయపు పన్ను సెక్షన్ 143(2) నోటీసు: సెక్షన్ 143(1) నోటీసు తర్వాత ఆదాయపు పన్ను సెక్షన్ 143(2) నోటీసు జారీ చేస్తుంది. మీరు సెక్షన్ 143(1) నోటీసుకు స్పందించనప్పుడు లేదా మీ ప్రతిస్పందన సంతృప్తికరంగా ఉంటే ఈ నోటీసు అందుతుంది. ఈ నోటీసు తరచుగా వివరాలను అభ్యర్థిస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 148 నోటీసు: మీరు మీ ఆదాయంలో కొంత భాగాన్ని దాచిపెట్టారని లేదా మీ ఆదాయానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని అందించారని డిపార్ట్‌మెంట్ విశ్వసించినప్పుడు ఆదాయపు పన్ను సెక్షన్ 148 నోటీసు పంపుతుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 245 నోటీసు: ఆదాయపు పన్ను విభాగం 245 నోటీసును కేవలం సమాచారం కోసం శాఖ జారీ చేస్తుంది. ఉదాహరణకు మీరు ఒక సంవత్సరంలో వాపసు అందుకుంటే, మరొక సంవత్సరంలో పన్ను చెల్లించాల్సి ఉంటే ఆ పెండింగ్ పన్నుకు వ్యతిరేకంగా శాఖ మీ వాపసును సర్దుబాటు చేయవచ్చు. దీని గురించి మీకు తెలియజేయడానికి శాఖ ఈ నోటీసును జారీ చేస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 156 నోటీసు: అసెస్‌మెంట్ సంవత్సరం పూర్తయిన తర్వాత పన్ను, వడ్డీ లేదా జరిమానా మొత్తాలు చెల్లించాల్సి ఉంటే మీకు డిమాండ్ నోటీసు పంపుతుంది. ఈ నోటీసు ఆదాయపు పన్ను సెక్షన్ 156 నోటీసు కిందకు వస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 139(9) నోటీసు: మీరు దాఖలు చేసిన ఐటీఆర్‌లో ఏదైనా లోపం లేదా లోపం కనిపిస్తే దానిని డిఫెక్టివ్ రిటర్న్ అంటారు. ఈ నోటీసును డిపార్ట్‌మెంట్ పంపుతుంది. దానిని సరిదిద్దడానికి మీకు అవకాశం ఇస్తుంది.

# కాస్త పెట్టుబడి పెట్టగలిగితే లక్షల సంపాదించే బిజినెస్ ఇది! డిమాండ్‌కు కొదవే లేదు



ఈ ఉద్యోగాలు ఏం చేస్తాం.. గొడ్డు జాకిరీ అని ఫీల్ అయ్యే చాలా మందికి ఉండే ఆలోచన ఏంటంటే.. ఒక మంచి బిజినెస్ చేయాలని. కానీ అందరికి దగ్గర పెట్టుబడికి పైసలు ఉండవు. అప్పటి వరకు జాబ్‌తో వారి చుట్టు అల్లుకుపోయిన ఖర్చులు, ఫ్యామిల రీజన్స్‌తో కొత్తగా వ్యాపారం మొదలుపెట్టి రిస్క్ చేయలేరు. అయితే రిస్క్ అయినా పర్లేదు బిజినెస్ చేయాల్సిందే అనే మొండి పట్టుదలతో కొంతమంది ఉంటారు. అలాంటి వారు మీరైతే.. మీ వద్ద కాస్త పెట్టుబడి పెట్టే స్థోమత ఉంటే ఓ సూపర్ బిజినెస్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..డెయిర్ ఫామ్ బిజినెస్.. చాలా మంది ఇది రైతులు చేసే పాల వ్యాపారం అనుకుంటారు. కానీ, ఇప్పుడు ట్రెండ్ మారింది. డెయిరీ ఫామ్ అంటే ఇప్పుడు లక్షలు కురిపించే ఓ బంగారు బాతు. సరిగ్గా ప్లాన్ చేయాలే కానీ ఇందులో చాలా డబ్బు ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న జనాభాకు పాలు, పాల ఉత్పత్తులు తీర్చడం ఆల్రెడీ ఈ వ్యాపారంలో ఉన్న వారి వల్ల అవ్వడం లేదు. పాలకు, పాల పదార్థాలకు అంత విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కాస్త తీరుస్తూ.. డబ్బు సంపాదించాలంటే డెయిరీ ఫామ్ ఇప్పుడు ఓ గోల్డెన్ ఆపర్చునిటీ.అయితే డెయిరీ ఫామ్‌ను మరీ భారీ ఎత్తున కాకుండా ఓ 20 గేదెలతో స్టార్ట్ చేయడం మంచిది. అలాగే మీరే పూర్తిగా పని చేయాల్సిన అవసరం లేకుండా బీహార్, మహారాష్ట్ర నుంచి ఓ జంటను ఏడాదికి ఇంత అని మాట్లాడుకొని ఫామ్‌లో పనికి పెట్టొచ్చు. వారు నిత్యం అక్కడే ఉండటం వల్ల పని సాఫీగా సాగుతుంది. అయితే ఈ బిజినెస్ స్టార్ట్ చేసేందుకు షెడ్డు నిర్మాణం, గేదెల కొనుగోలు, దాణా, పని వారికి అంతా కలిపి ఓ రూ.10 లక్షలు ఆరంభ పెట్టుబడిగా అవుతుంది. సొంత భూమి ఉంటే ఓకే.. లేదంటే లీజ్‌కు తీసుకునేందుకు మరి కొంత ఖర్చు అవుతుంది. మరి మీ దగ్గర రూ.10 లక్షలు ఉన్నా, లేదా లోన్ తీసుకొని అయినా ఈ బిజినెస్‌ను ప్రారంభించి, అకింతభావంతో కష్టపడి పని చేస్తే మంచి లాభాలు చూడొచ్చు. పైగా ఈ బిజినెస్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థిక సహాయం అందజేస్తాయి. వాటికి సంబంధించి ముద్రా వంటి లోన్ స్కీమ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

# లైఫ్ ఇన్సూరెన్స్ ఏ వయసులో తీసుకుంటే ఎక్కువ మేలు!




మీరు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయం తెలుసుకోవడం ముఖ్యం. ఇన్సూరెన్స్ అనేది, మీరు లేనప్పుడు మీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించే ఆర్థిక భద్రతా వలయం. ప్రతి వ్యక్తి జీవిత బీమా తీసుకోవాలి. అయితే ఈ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది తీసుకోవడానికి సరైన వయస్సు ఏది? ఏ వయస్సులో లేదా ఎంత వయస్సు వరకు జీవిత బీమా తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది? ఇలాంటి ప్రశ్నలకు నిపుణులు ఇస్తున్న సమాధానం ఏంటో ఇప్పుడు చూద్దాం..తరచుగా 20 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోరు. ఇది మీ కెరీర్ ప్రారంభం మాత్రమే. ఇప్పుడే ఆదా చేయడం, రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడం చాలా ముఖ్యం, కానీ జీవిత బీమా తీసుకోవడానికి ఉత్తమ సమయం దాని అవసరం తక్కువగా ఉన్నప్పుడే. బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయించేటప్పుడు మీ వయస్సు, ఆరోగ్యానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తాయి. మీరు ఎంత చిన్నవారు, ఎంత ఆరోగ్యంగా ఉంటే ప్రీమియం అంత తక్కువగా ఉంటుంది. మరోవైపు మీరు టర్మ్ ప్లాన్ తీసుకుంటే దాని ప్రీమియం మొత్తం పాలసీ కాలానికి దాదాపుగా స్థిరంగా ఉంటుంది.మీరు 21 సంవత్సరాల వయస్సులో రూ.1 కోటి టర్మ్ ప్లాన్ తీసుకుంటే, ప్రీమియం నెలకు దాదాపు రూ.500-600 ఉండవచ్చు. 31 సంవత్సరాల వయస్సులో అదే ప్రీమియం దాదాపు రూ.1,000 కి చేరుకోవచ్చు. అంతేకాకుండా 41 సంవత్సరాల వయస్సులో ఇది రూ.1,900 లేదా అంతకంటే ఎక్కువ కావచ్చు. దీని అర్థం వయస్సుతో పాటు ప్రీమియం అనేక రెట్లు పెరగవచ్చు. అటువంటి పరిస్థితిలో మీరు ముందుగానే బీమా తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండవచ్చు, తద్వారా మీరు తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. 30 సంవత్సరాల వయస్సులో మీకు చాలా బాధ్యతలు ఉండవచ్చు. వీటిలో రుణాలు, పిల్లల చదువు, తల్లిదండ్రుల ఖర్చులు ఉన్నాయి. ఈ పరిస్థితిలో అధిక ప్రీమియంలు మీకు భారంగా మారవచ్చు.చాలా మంది 20, 30 ఏళ్ల ప్రారంభంలో ఆరోగ్యంగా ఉంటారు. ఈ వయస్సులో బీమా పొందడం సులభం, వైద్య పరీక్షలు తక్కువ క్లిష్టంగా ఉంటాయి. తిరస్కరణ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది. వయస్సుతో పాటు వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది, ఇది ప్రీమియంలను ఖరీదైనదిగా చేస్తుంది.

# ఇది నిధి వేట కాదు.. అంతకుమించి!

**ఒళ్లు గగుర్పొడిచేలా నాగచైతన్య 'వృషకర్మ'..**




యువసామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వృషకర్మ'. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ వీడియో, సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇది కేవలం నిధి వేట చుట్టూ తిరిగే అడ్వెంచర్ సినిమా మాత్రమే కాదని, దుష్టశక్తులతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని ఈ గ్లింప్స్ స్పష్టం చేసింది. విడుదలైన వీడియోలో ఒక దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి ఒక మనిషి కన్ను పొడిచినట్టు చిత్రపటం గీస్తాడు. అది పూర్తవగానే అతని నోటి నుంచి గబ్బిలం లాంటి భయంకర జీవి బయటకు వచ్చి, ఆ చిత్రపటంలో ఉన్నట్టే ఒక వ్యక్తిని చంపేస్తుంది. "ఒక సాటిలేని శక్తి మేల్కొన్నప్పుడు... సృష్టి దాని గమ్యం తప్పినప్పుడు... విధి తన దారిని తానే ఎంచుకుంటుంది" అనే వాయిస్ ఓవర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ వీడియోలో నాగచైతన్య, మీనాక్షి చౌదరి, జయరాం పాత్రలను కూడా పరిచయం చేశారు.

ఈ సినిమాపై నాగచైతన్య గతంలో చెప్పిన మాటలను ఈ గ్లింప్స్ నిజం చేస్తోంది. "ఇది భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన మైథలాజికల్ థ్రిల్లర్. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్పాన్‌లో సినిమా చేయలేదు" అని చైతన్య గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు విడుదలైన వీడియో చూస్తే ఆయన చెప్పింది నిజమేననిపిస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నీల్ డి కున్హా సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.



# వారం ముందే ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (దీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం. ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది. ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.



# అంచనాలు పెంచుతున్న 'మృత్యుంజయ్'

'మృత్యుంజయ్' .. అంటే మృత్యువును జయించినవాడు అని అర్థం. టైటిల్ పరంగా చూసుకుంటే ఇది చాలా కుతూహలాన్ని రేకెత్తించేదే అని చెప్పాలి. అలాంటి టైటిల్ తో ఇప్పుడు ప్రేక్షకులను పలకరించడానికి శ్రీవిష్ణు రెడీ అవుతున్నాడు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ సినిమాలో, శ్రీవిష్ణుకి జోడీగా రెబా మోనికా జాన్ కనిపించనుంది.

శ్రీ విష్ణు - రెబా మోనికా జాన్ కలిసి చేసిన రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన 'సామజవరగమన' సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తరువాత రెబా మోనికా జాన్ ఒకటి రెండు తెలుగు సినిమాలలో అతిథి పాత్రలలో మెరిసింది అంతే. తమిళ .. మలయాళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఇక ఈ మధ్యనే కన్నడ సినిమాలను లైన్లో పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె శ్రీవిష్ణుతో కలిసి ఈ సినిమా చేసింది. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్ ఇది. ఒక పాప చుట్టూ కథ తిరుగుతుందని అంటున్నారు. ఆసక్తికరమైన కథాకథనాలతో .. అనూహ్యమైన మలుపులతో ఈ సినిమా కొనసాగుతుందని అంటున్నారు. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం హైలైట్ గా నిలిచిందని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీవిష్ణు - రెబా జోడీకి మరో హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 'క్రేజీ కల్యాణం'లో బాల్ రాజ్‌గా.




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాల్ రాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 'క్రేజీ కల్యాణం' సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

# తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.



# పెళ్లి ప్రయత్నాల్లో పూజా తల్లితండ్రులు!

బుట్టబొమ్మ పూజాహెగ్డే వృత్తిగత జీవితం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ నుంచి సౌత్ కి మళ్లీ కంబ్యాక్ అయిన తర్వాత ఒక్కొక్కటిగా అవకాశాలు అందుకుంటుంది. టాలీవుడ్ పక్కన బెట్టినా కోలీవుడ్ మాత్రం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. ఈ క్రమంలోనే పూజాహెగ్డే పేరు మీడియాలో వైరల్ అవుతుంది. లేదంటే? అమ్మడు పేరు కనుమరుగైపోయేది. కోలీవుడ్ అవకాశాలతో మెల్లగా మళ్లీ టాలీవుడ్ లోనూ బిజీ అవ్వాలని చేయని ప్రయత్నం లేదు. పాత పరిచయాలతో మళ్లీ అవకాశాలు అందుకునే చర్యలు చేపట్టింది. ఇదంతా ప్రొఫెషనల్ లైఫ్.మరి అమ్మడి వ్యక్తిగత జీవితం ఎలా ఉంది? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పూజాహెగ్డే కి తల్లిదండ్రులు పెళ్లి కొడుకుని వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. అమ్మడి వయసు ఇప్పటికే 35 ఏళ్లు నిండటంతో పెళ్లి చేసుకోమని ఇంట్లో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారుట. కొన్ని నెలలలుగా ఈ ఒత్తిడి మొదలైన నేపథ్యంలో తాజాగా పెళ్లి విషయంలో సంబంధాలు చూడండని చెప్పిందిట. డాడ్ మంజునాథ్ హెగ్డే..మామ్ లతా హెగ్డే ఓ పెద్ద వ్యాపారవేత్త కుటుంబం నుండి సంబంధాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన బిజినెస్‌మెన్‌తో ఆమె పెళ్లి ఉండవచ్చని వార్తలొస్తున్నాయి. ఇాశ్రీంశీ =ఘుఎ - నటనకే పరిమితం కాదు.. నిర్మాణ రంగంలో హీరోయిన్ల కొత్త ట్రెండ్ మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. పూజాహెగ్డే మనసులో ఎవరైనా ఉన్నారా? లవ్..రిలేషన్ షిప్ అంటూ కొందరి పేర్లు గతంలోనే తెరపైకి వచ్చాయి. దివంగత నటుడు నవినోద్ మెహ్రా కుమారుడు, నటుడు రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటుందనే ప్రచారం జరిగింది. వీరిద్దరూ పలుమార్లు ముంబైలో కెమెరా కంటికి చిక్కారు. 2024 ఏప్రిల్‌లో పూజా తల్లిదండ్రులతో కలిసి రోహన్ లంచ్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. అటుపై -కిసీకా భాయ్ కిసీకా జాన్- షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ తోనూ ప్రేమలో ఉందనే ప్రచారం జరిగింది. పూజాహెగ్డే సోదరుడు రిషబ్ హెగ్డే పెళ్లికి సల్మాన్ అటెండ్ అవ్వడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. అలాగే కర్ణాటకకు చెందిన ఓ క్రికెటర్‌ను పెళ్లాడుతుందనే కథనాలు వైరల్ అయ్యాయి. చివరిగా బాలీవుడ్ యువ నటుడు ఇషాన్ క ట్టర్ తోనూ అమ్మడు సన్నిహితంగా దిగిన ఫోటోలు ఎన్నో సందేహాలకు తావిచ్చాయి. ఇద్దరు కలిసి ట్రిప్పులకు వెళ్లడం, సరదాగా గడపడం వంటివి చూసి సంథింగ్ సంథింగ్ నడుస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలపై పూజాహెగ్డే ఏనాడు స్పందించకపోవడంతో? ఇవన్నీ కల్పిత కథనాలగా బాలీవుడ్ మీడియా తుదిగా పేర్కొంది. ప్రస్తుతం పూజాహెగ్డే తమిళ, హిందీలో కలిపి నాలుగు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో దుల్కార్ సల్మాన్ హీరోగా ఓ తెలుగు సినిమా


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com